పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

### వర్షం పడితే చిత్తడే..
# వాహన చోదకులకు ఇబ్బందులే..



## పెంటపాడు జంక్షన్ వద్ద దామనపల్లి రూట్ లో ఇబ్బందులు

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జులై26**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దామనాపల్లి పంచాయతీకి వెళ్లే తారు రోడ్డుకు పెంటపాడు వద్ద వాహన చోదకులకు వర్షం పడితే ఇబ్బంది తప్పటం లేదు పెంటపాడు జంక్షన్ వద్ద నేషనల్ హైవే నిర్మాణం కొరకు రోడ్డును ఎత్తుగా మట్టిని వేశారు. దామనపల్లి వైపు వచ్చే రోడ్డుకు సుమారు 20 మీటర్ల వరకు మట్టిని వేయడంతో వర్షానికి మట్టి బురదమయంగా తయారై వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడు తున్నాయి. ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు ఈ బురదలో దిగబడి పోతు న్నాయి. నేషనల్ హైవే అథారిటీ వారు ఈ బురద మట్టి వేసిన చోట కంకర వేసి

4





# డ్రైడేలు.. ఓన్లీ ఫ్రైడే లేనా!

### డంప్ యార్డ్ ను తలపిస్తున్న వీధులు, గ్రామాలు.
### ఉన్నారా అసలు ఉన్నారా! ఉంటే కళ్ళు మూసుకున్నారా! అంటున్న గ్రామస్తులు.
### పారిశుద్ధ్యం లోపం.. సంతబొమ్మాలికి శాపం

**సంతబొమ్మాలి, పెన్ పవర్, జులై 27**

మండలంలో బోరుబద్ర, గొదలాం,లక్కివలస, లింగూడు, హనుమంతునాయుడుపేట, నౌపడ చెప్పుకుంటూ పోతే చాలా చాలా గ్రామాలలో రోడ్లపైన వీధుల్లో చెత్త పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతోంది. ఓ పక్క ప్రభుత్వం డ్రై డే ఫ్రైడే అంటూ ప్రచారాలు చేస్తున్నా పంచాయతీ అధికారులు ఉన్నార అంటూ గ్రామ ప్రజలకు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామలాలో ప్రజలు, దుకాణదారులు, వ్యాపారస్తులు పంచాయతీ కార్మికులు వాళ్ల ఇళ్లల్లో చెత్త గాని షాపుల్లో చెత్త గాని ఊరికి దూరంగా పడే దామన్న ఆలోచన లేకుండా గుడి బడి పోలీస్ స్టేషన్ అనే తేడా లేకుండా ఎక్కడపడితే అక్కడ చెత్త పారవేయడం తో వారి బాధ్యత ఏమిటో అర్థమవుతుంది. రోడ్లపై

తరువాయి 4లో..



# పొదల్లో మృత పిండం

**మధురవాడ, పెన్ పవర్ జులై 27:**

విశాఖ జిల్లా మారికవలస లో ఘోరం చోటుచేసుకుంది. సుమారు 5 నెలల నుంచి 6 నెలల వయసు గల మృత గర్భస్థ పిండం పిఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో లభ్యమైంది... శనివారం ఉదయం సుమారు 10 గంటల ప్రాంతంలో 112 డైల్ కు మారికవలస ప్రాంతం పొదలులలో మృతపిండం ఉందని ఫోన్ రావడంతో పిఎం పాలెం పోలీసులు వెంటనే స్థలానికి చేరుకున్నారనీ పీఎం పాలెం సీఐ వై రామకృష్ణ తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న క్లూస్ టీం వివరాలు సేకరించి మృత పిండాన్ని కేజీహెచ్ కు తరలించారు. ఈ ఘటనపై అటు పోలీసులు ఇటు వైద్యులు ఆరా తీస్తున్నారు. మారికవలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రైవేటు ఆసుపత్రులలో అబార్షన్ చేసిన తర్వాత మృత పిండాన్ని ఈ ప్రదేశంలో వదిలి వెళ్ళారా..! అనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





# సీలేరు పెద్ద డ్యాం నీరు విడుదలకు సన్నాహాలు!

### డ్యాం పరిసర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### గ్రామపంచాయతీ సర్పంచ్ పాంగి దుర్జో



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జూలై27**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని సీలేరు పెద్ద డ్యాం లో నీరు ఎక్కువ కావడం వలన రాగల మూడు రోజులలో ఏ సమయంలోనైనా డ్యాం గేట్లు ఎత్తి నీరు బయటకు వదిలే అవకాశం అధికంగా ఉందని సీలేరు మేజర్ పంచాయతీ సర్పంచ్ దుర్జో తెలిపారు.ఈ మేరకు ఈ పెద్ద డ్యాం పరిధిలో ఉన్న గిరిజన గ్రామాలలో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించడమే కాకుండా అప్రమత్తం చేయడం జరిగిందని డ్యాం నీరు బయటకు వదిలే సందర్భంలో ఎవరు చుట్టుపక్కల సంచరించవద్దని అలాగే డ్యామ్ నీరు వదలడం వలన ఇబ్బంది పడే గిరిజనులు ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని ఆయన కోరారు. సీలేరు ఏపీ జెన్కో అధికారులు

తరువాయి 4లో..

# "బర్త్ వెయిటింగ్" గదులు నిర్మించారు... "మరుగుదొడ్లు" మరిచారు...!

### కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణమని రోగులు ఆరోపణ








**కొయ్యూరు పెన్ పవర్ జూలై 27**

మండలంలోని రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్మించిన డెలివరీ రూమ్, బర్త్ వెయిటింగ్ హాల్ వద్ద నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ఆసుపత్రిలో ఉన్న డెలివరీ రూమ్ కు ఆనుకొని మరుగుదొడ్లను నిర్మించారు. అయితే వాటికి నీటి సౌకర్యం అందించడం మాత్రం మరిచారు. దీంతో గర్భిణులు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రసవం కోసం వచ్చే గర్భిణుల కోసం నిర్మించిన మరుగుదొడ్లకు ఇప్పటికీ నీటి సదుపాయం కల్పించలేదు. దీంతో అవి నిరుపయోగంగా మారాయి. దీంతో ఆసుపత్రిలో చేరిన గర్భిణులు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కేవలం కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి దాపురించిందని విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా అక్కడ విద్యుత్ సౌకర్యం కూడా లేకపోవడంతో రోగులకు, వారి బంధువులకు మరిన్ని ఇబ్బందులు తప్పడం లేదు. మాతా శిశు మరణాలను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ఇందులో భాగంగా ప్రసవ సమయానికి వారం రోజుల ముందుగానే గర్భిణులను బర్త్ వెయిటింగ్ హాల్ కు తరలించి, ఆసుపత్రిలో ప్రసవం అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. కానీ రాజేంద్రపాలెం పీహెచ్‌సీలోని బర్త్ వెయిటింగ్ హాల్, డెలివరీ రూమ్ వద్ద ఏర్పాటు చేసిన మరుగుదొడ్లకు నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం లేదు. దీంతో గర్భిణులు, బాలింతలు పడుతున్న ఇబ్బందులను ఇప్పటికైనా గుర్తించి, సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని, సమస్య పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.


మూడవ పేజీ తరువాయి

# డ్రైడేలు.. ఓన్లీ ఫ్రైడే లేనా!



నడవాలి అంటే ముక్కు మూసుకో వలసిందే అంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాదచారులు చెత్త ఉండే ప్రక్క నుంచి వెళ్లే సందర్భంలో పరిగెడుతున్నారంటే దుర్వాసన ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. డంపింగ్ యార్డ్ వలే మారిన వీధుల వలన ఎంతో మంది రక రకాల వ్యాధులతో ఆసుపత్రిలో చేరి వైద్యం చేయించుకుంటున్నారు. వీధి కాలువల్లో మురికి చేరి కంపు కొడుతున్నాయి. దోమలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంత జరుగుతున్నా పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడం గమనార్హం అంటూ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పరిసరాల అపరిశుభ్రత వలనే అంటు రోగాలు వస్తాయని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి అంటూ చెప్పే అధికారులు ప్రత్యామ్నాయంగా చూడకపోవడం చెత్త శుద్ధి పై వారి చిత్తశుద్ధి ఏంటో అర్థమవుతుంది. ఏదో సందర్భంలో దేశ ప్రధానమంత్రి లేదా రాష్ట్ర ముఖ్యమంత్రి లేదా అత్యున్నత పదవులు నిర్వహించే వారో లేదా సెలబ్రిటీలు స్వచ్ఛభారత్, డ్రై డే వంటి కార్యక్రమాలు చేస్తే తప్ప మరే సందర్భంలో ఎవరూ అలాంటి కార్యక్రమాల వైపు చూడకపోవడం విడ్డూరంగా ఉంది. స్వచ్ఛభారత్ నినాదాలతో హడావుడి చేసే నాయకులు, పంచాయతీ వారు, స్వచ్ఛంద సంస్థలు ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారో ఎవరికీ అర్థం కావడం లేదు. ప్రచారం కోసం కార్యక్రమాలు నిర్వహించే బదులు ఇలాంటి సందర్భాల్లో స్వచ్ఛభారత్ లాంటి కార్యక్రమం నిర్వహిస్తే స్వచ్ఛభారత్ అనే పదానికి సార్థకత చేకూరినట్లుగా అవుతుంది. స్వచ్ఛంద సంస్థలు ఇలాంటి సందర్భాల్లో సహాయం చేస్తే ఎంతో కొంత శుభ్రత ఏర్పడుతుందనే అభిప్రాయం ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. పారిశుధ్య లోపం వల్ల ఇప్పటికే పలు ప్రాంతాల్లో జ్వరాలతో ఎంతో మంది ఆసుపత్రి లకు పరుగులు తీస్తున్నారు. ప్రజలకు ఏదైనా జరిగిన తర్వాత హడావిడి చేసే బదులు ఉన్న వనరులను ఉపయోగించి పరిసరాల శుభ్రత పై దృష్టి సారిస్తే అనారోగ్య సమస్యలు ఏర్పడక పోవచ్చుని పలువురు అభిప్రాయపడుతున్నారు. గ్రామాలలో గుడి బడి కి దగ్గరలో బహిరంగ మలవిసర్జన విచ్చలవిడిగా చేస్తున్నవారికి బహిరంగ మలవిసర్జన పై అవగాహన కల్పించాలని పలువురు కోరుతున్నారు. చాలా గ్రామాలలో స్మశాన వాటిక కు వెళ్ళే దారి లో పారిశుధ్యం పూర్తిగా పడకేసిందని, స్మశాన వాటిక రోడ్డును త్వరలో శుభ్రపరచాలి పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## సీలేరు పెద్ద డ్యాం నీరు విడుదలకు సన్నాహాలు!



ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారని డ్యాంలో నీటి నిలవ కన్నా అధికంగా నీరు వస్తుందని ఎడతెరిపి లేకుండా గత పది రోజులుగా గూడెం కొత్తవీధి మండలంలో కురుస్తున్న వర్షాల వలన సీలేరు పెద్ద డ్యామ్ కు వచ్చే నది పరివాహక ప్రాంతాలలో నీరు వేగంగా వస్తుందని దీంతో డ్యాం నీటిమట్టం నిర్దేశించిన మేరకు చేరుకునే అవకాశం ఉన్నందువలన రాగల మూడు రోజుల్లో వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా డ్యామ్ లో నీరు బయటకు వదలవలసిన అవసరం ఉంటుందని ఆయన తెలిపారు. డ్యాం పరిధిలో ఉన్న సీలేరు చింతపల్లి క్యాంపు లైకోన్పూర్ సింధూరపల్లి,పార్వతీ నగర్, టిఆర్సి క్యాంప్ గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి చేపల వేటకు గాని ఇతర కార్యక్రమాలకు గాని డ్యాం పరిసర ప్రాంతాలకు వెళ్ళరాదని ఆయన కోరారు.

## వర్షం పడితే చిత్తడే.. వాహన చోదకులకు ఇబ్బందులే..

పారువేయాలని దామనపల్లి పంచాయతీ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# తర్లగూడ కల్వర్టు గుత్తేదారుల నిర్లక్ష్యంతోనే వర్షాలకు కొట్టుకుపోయాయి

**తర్లగూడ డబ్ల్యూబిఎమ్ రోడ్డు నిర్మాణ నిధులు 30 లక్షలు ఏమయ్యాయి ?**

**రోడ్డు, బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలి**

**మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు సిరగం భాగ్యవతి, స్థానిక సర్పంచ్ కిరసాని మిల్కీ**






**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 27**

రోడ్డు, వంతెన నిర్మాణానికి డబ్ల్యూ బిఎమ్ రహదారి నిర్మాణ నిధులు 30 లక్షల నిధులు కేటాయించిన వాటితో తర్లగూడ లో రోడ్డు, వంతెన తక్షణమే నిర్మించాలని మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షురాలు భాగ్యవతి, స్థానిక సర్పంచ్ మిల్కీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. శనివారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ..ముంచంగిపుట్టు మండలంలో వనుగుమ్మ పంచాయితి, తర్లగూడ గ్రామంలో భారీ వర్షాలకు రోడ్డు, కల్వర్టు కొట్టుకుపోయ్యాయన్నారు. గత ప్రభుత్వ హాయంలో రోడ్డు, వంతెన నిర్మాణానికి వాటర్ బౌండ్ మకాడం (డబ్ల్యూబిఎమ్) క్రింద తర్లగూడ గ్రామంలో రోడ్డు, వంతెన నిర్మాణానికి 30 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని, వాటిని గుత్తేదారుల నిర్లక్ష్యంతోనే పనులు ఆగిపోయాయని, తక్షణమే ఆ నిధులతో రోడ్డు, వంతెన నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. శనివారం తర్లగూడ గ్రామంలో పర్యటించి కొట్టుకుపోయిన రోడ్డు, వంతెనాలను పరిశీలించారు. రహదారి, వంతెన నిర్మాణానికి కేటాయించిన 30 లక్షల నిధులు ఏమయ్యాయని, గుత్తేదారులను సంప్రదిస్తే పొంతనలేని సమాధానాలు చెబుతున్నారు అన్నారు. ఇప్పటి వరకు మొత్తం 30 లక్షల నిధులలో 9 లక్షల రూపాయలు మాత్రమే నిర్మాణానికి ఖర్చు అయినట్టు తమ దృష్టికి వచ్చిందని, మిగులు నిధులు ఏమ య్యాయని ప్రశ్నించారు. వాటికి కేటాయించిన నిధులతో రోడ్డు, వంతెన నిర్మాణం వెంటనే పూర్తి చేయాలని, గుత్తేదారుల పై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళతామన్నారు. రోడ్డు, వంతెనలా నిర్మాణం పూర్తయి ఉంటే ఈరోజు ఈ స్థితి వచ్చి ఉండేది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సంబంధిత గుత్తేదారుల ద్వారా రోడ్డు, వంతెన నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వంతాల పిత్త్ బాస్, వంతాల దన్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాదులను సకాలంలో గుర్తించాలి





**కురుపాం,పెన్ పవర్ జూలై 27**

సీజనల్ వ్యాదులను సకాలంలో గుర్తించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహనరావు, డాక్టర్ పిఎల్. రఘుకుమార్ లు వైద్య సిబ్బందిని ఆదేశించారు. గిరిశిఖర, మారుమూల గ్రామాల్లో జిల్లా వైద్యారోగ్య శాఖ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహనరావు, డాక్టర్ పిఎల్. రఘుకుమార్ లు శనివారం సందర్శించారు. డి.కీడబాయి, రాముడుగూడ గ్రామాల్లో జ్వర లక్షణాలతో ఉన్న వారి గృహ సందర్శన చేశారు. మలేరియా వ్యాధిగ్రస్తులకు ఏ విధమైన చికిత్స, మందులు వైద్య సిబ్బంది అందజేసారో పరిశీలించి నిర్దేశించిన కోర్సు పూర్తిగా వేసుకునేలా ప్రతీ రోజూ పర్యవేక్షణ చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని స్థానికులను సూచిస్తూ తద్వారా డయేరియా లక్షణాలు ప్రబలకుండా ఉంటాయని తెలియజేశారు. ప్రతీ వారం గ్రామాల్లో నీటి స్వచ్ఛత పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. దోమల లార్వా వృద్ధి చెందే ప్రదేశాలను ఎప్పటికప్పుడు గుర్తించి శాఖల సమన్వయంతో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో అవసరమైన మందులు, పరీక్షలు అందుబాటులో ఉంచాలని చెప్పారు. సీజనల్ వ్యాదులను సకాలంలో గుర్తించడంలో అలసత్వ వహిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. .స్థానిక పాఠశాలలో విద్యార్థుల ఆరోగ్య పరిశీలన చేశారు. ధర్మలక్ష్మీ పురం గిరిజన సంక్షేమ ఆశ్రమ



పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఆరోగ్య వివరాల రికార్డులు తనిఖీ చేశారు. హాస్టల్ విద్యార్థుల ఆరోగ్యం పై నిరంతర పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు. సిక్ రూమ్ నిర్వహణ పై ఆరా తీశారు. నీలకంఠాపురం పిహెచ్సి లో ల్యాబ్ తనిఖీ చేసి ప్రతీ రోజూ నిర్వహిస్తున్న మలేరియా జ్వర నిర్ధారణ పరీక్షలపై ఆరా తీసారు. గుంజరాడ లో నిర్వహించిన వైద్య శిబిరాన్ని తనిఖీ చేసి జ్వర లక్షణాలతో ఉన్న వారికి నిర్వహించిన పరీక్షలు వాటి నివేదికలు పరిశీలించారు. మలేరియా చికిత్స కోర్సు పూర్తిగా వేసుకునేలా నిర్దేశించిన పర్యవేక్షణ కార్డులను వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. ప్రజ్ఞ, డా.అభినవ్, డా.అమరసింహారెడ్డి, సూపర్వైజర్లు జయగౌడ్, శ్రీహరి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రేట్-5 కార్యదర్శులకు చెక్ పవర్ కల్పించాలి

**రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో గ్రేడ్-5 కార్యదర్శులకు చెక్ పవర్ ఉంది**

**దుప్పులవాడ సర్పంచ్ కేలేబు కుమారి**

గూడెం కొత్తవీధి,పెన్ పవర్ జులై 27: అల్లూరి సీతారామరాజు జిల్లాలోని పాడేరు డివిజన్లో పనిచేస్తున్న గ్రేడ్–5 పంచాయతీ కార్యదర్శులకు చెక్ పవర్ కల్పించాలని అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దుప్పులవాడ పంచాయతీకి చెందిన సర్పంచ్ కేలేబు కుమారి ప్రభుత్వాన్ని కోరారు.శనివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ మీడియాతో మాట్లాడారు. అల్లూరి జిల్లాలో గత వైసిపి ప్రభుత్వం ప్రతి పంచాయతీకి గ్రేడ్ –5 పంచాయతీ కార్యదర్శులను నియమించినప్పటికీ వారికి డిడిఓ అధికారాలు కల్పించకపోవడంతో పంచాయితీల్లో సాధారణ పనుల సమస్య పరిష్కారం, పూర్తిస్థాయిలో తమ విధులు నిర్వర్తించలేకపోతున్నారని తెలిపారు.పంచాయతీల్లో తక్షణమే చేయాల్సినవి ఎమర్జెన్సీ పనులను ఎటువంటి అధికారాలు లేక గ్రేడ్ 5 కార్యదర్శులు చేపట్టలేనటువంటి పరిస్థితి ఏర్పడింది. క్లస్టర్ విధానంలో మూడు లేదా నాలుగు పంచాయతీలకు ఒక డి డి ఓ కార్యదర్శులను నియమించారు. వారు అన్ని పంచాయతీల సమస్యలను తెలుసుకొని పరిష్కరించడంలో విఫలమవుతున్నారు. అదే గ్రేడ్ –5కార్యదర్శిలకు అధికారాలు ఉంటే సకాలంలో సమస్య పరిష్కారం అయ్యేందుకు అవకాశం ఉంటుందని, స్థానికంగా తలెత్తిన సాధారణ పనులు త్వరగా పరిష్కారం అవుతాయని కేలేబు తెలిపారు.గత వైసిపి ప్రభుత్వం లో ఇదే సమస్యపై జిల్లా స్థాయి అధికారులకు తెలియజేసిన ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని జిల్లాలలో గ్రేడ్ 5 కార్యదర్శులకు డిడిఓ అధికారాలు కల్పించినప్పటికీ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్లో నేటికీ ఆ జీవోను అమలు చేయలేదని, దీనిపై జిల్లా కలెక్టర్, పి ఓ, సంబంధిత ఉన్నత అధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టి గ్రేడ్ 5 కార్యదర్శులకు



డిడిఓ సెక్రెటరీగా చెక్ పవర్ ఇవ్వాలని కోరారు.అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలో పంచాయితీలో శానిటేషన్, తాగునీరు సౌకర్యం, ఇతర అత్యవసర పనులు ముమ్మరంగా చేస్తున్నప్పటికీ వీటిపై ఎక్కడో ఉన్న డిడిఓ స్థాయి కార్యదర్శులకు తెలియజేసి గ్రామాల్లో పనులు చేయించడం పట్ల ఆలస్యంతో పాటు సకాలంలో నిర్వహించలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మారుమూల మండలమైన జీకే విధి మండలంలోని 16 పంచాయితీల సర్పంచులు గ్రేడ్ 5 కార్యదర్శులకు డి డి వో అధికారాలు కల్పించాలని కోరుతున్నారని కేలేబు కుమారి తెలిపారు.

## "మూలపేట"లో శానిటేషన్ పనులు వేగవంతం

**గ్రామాల్లో పనులను పరిశీలించిన ఎంపీడీఓ సీతయ్య.**



**కొయ్యూరు,పెన్ పవర్ జులై 25**

అధిక వర్షాలు, వాతావరణంలో మార్పులనేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కొయ్యూరు మండలం మూలపేట పంచాయతీ, మూలపేట లో శనివారం చేపట్టే శానిటేషన్ పనులు వేగవంతం చేశారు.ఎంపీడీఓ సీతయ్య ఇక్కడ జరిపే పారిశుధ్య పనులను స్వయంగా పరిశీలించి కలెక్టర్ ఆదేశాలు పై ఏట్టి పరిస్థితి లో సీజనల్ రోగాల పట్ల సచివాలయ, మరియు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండీ గ్రామంలో శత శాతం శానిటేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం డౌనూరు, చిట్టింపాడు గ్రామ సచివాలయాలను తనిఖీ చేసి రికార్డులను ఎంపీడీఓ తనిఖీ చేశారు. విధుల నిర్వహణ లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు.ఆయా పంచాయతీల్లో అన్ని గ్రామాల్లో పూర్తిస్థాయి లో శానిటేషన్ జరిపించాలని వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ శానిటేషన్ కార్యక్రమం లో సెక్రటరీలు రవీంద్ర, రేష్మ, సింహాచలం, ఫీల్డ్ అసిస్టెంట్స్ సింహాచలం, ఏఎన్ఎం, ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు అందరూ తోడ్పడాలి

**మండల విద్యాశాఖ అధికారి 2 కామిరెడ్డి వరహాలు బాబు...**



**నాతవరం పెన్ పవర్ (జులై 27)**

పర్యావరణ పరిరక్షణకు అందరూ తోడ్పాటు అందించాలని మండల విద్యాశాఖ అధికారి 2 కామిరెడ్డి వరహాల బాబు కోరారు.శనివారం మండలంలో గునుపూడి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శిక్ష సప్తహ కార్యక్రమములో భాగంగా విద్యార్థులు తల్లిదండ్రులతో కలిసి ఆయన మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వరహాలు బాబు మాట్లాడుతూ పుట్టినరోజు ఇతర సందర్భాల్లో మొక్కలు నాటడం అలవాటు చేసుకోవాలని అన్నారు.తద్వారా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకరించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయురాలు శివజ్యోతి,సిఆర్పి పోలుపర్తి నాగేశ్వరరావు,ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## "నల్లగొండ"లో పారిశుధ్య పనులు...!

**జిల్లా కలెక్టర్, డిపిఓ, డిఎల్ పి ఓ ఆదేశాలతో పనులు ముమ్మరం**



**కొయ్యూరు పెన్ పవర్ జూలై 27:**

మండలంలోని నల్లగొండ పంచాయతీ నల్లగొండలో పారిశుధ్య పనులు ముమ్మరం చేశారు. అధిక వర్షాలు వాతావరణం మార్పుల నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా గ్రామాల్లో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా నల్లగొండ పంచాయితీ పరిధి లోని గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టారు. జిల్లా కలెక్టర్, డిపిఓ, డి ఎల్ పి ఓ ఆదేశాలతో ఈ నెల 25 నుండి ఆగస్టు 10 వరకు జరిగే శానిటేషన్ పనులు వేగవంతం చేశారు. స్థానిక సర్పంచ్ జంపా రాజకుమారి, పంచాయతీ కార్యదర్శి సత్య గౌరీ ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ... సీజనల్ వ్యాధులపై ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, సీజనల్ వ్యాధులపై సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు పారిశుద్ధ పనులను పరిశీలించాలన్నారు. పారిశుధ్య పనుల్లో అలసత్వం వహిస్తే నివేదికను జిల్లా కలెక్టర్ డి ఎల్ పి ఓ ఎంపీడీవోలకు నివేదిక పంపిస్తానని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ సోమరాజు, ఏఎన్ఎం పుష్పవల్లి, సచివాలయ ఏఎన్ఎం తలుపులమ్మ, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ ఎం. దీపిక ఆదేశాలతో..

# అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు దాడులు







**అనకాపల్లి, పెన్ పవర్, జూలై 27**

జిల్లా ఎస్పీ ఎం. దీపిక ఆదేశాలతో పోలీసు అధికారులు, సిబ్బంది మద్యం, ఇసుక, గంజాయి, కోడిపందాలు మరియు జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి, రోడ్డు ప్రమాదాల నివారణకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేశారు. రోలుగుంట మండలం, బుచ్చంపేట ఆర్చ్ వద్ద ఎస్సై సురేష్ కు రాబడిన సమాచారం మేరకు సిబ్బందితో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి, 6 కేజీల గంజాయిని, ఒక ద్విచక్ర వాహనం, 3 మొబైల్ ఫోన్లను మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో, నెల్లిమెట్ట జంక్షన్ వద్ద పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, చింతపల్లి నుండి నర్సీపట్నం వైపు నడుచు కుని వస్తున్న ఒక వ్యక్తి బ్యాగ్ ను తనిఖీ చేయగా 2 కేజీలు గంజాయిని అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డాడు. మధ్యవర్తుల సమక్షంలో గంజాయిని, అలాగే బహిరంగ ప్రదేశల్లో మద్యం సేవించి, ప్రజా శాంతికి భంగం కలిగించిన వారిపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 59 కేసులు నమోదు చేశారు. హెల్మెట్ రక్షణ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి 378 కేసులు నమోదు చేశారు. మద్యం సేవించి వాహనాలు నడిపిన 11 గురుపై కేసులు నమోదు చేశారు. ఎం.వి.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 510 కేసులు నమోదు చేసి, ఈ-చలానా గా రూ.1,03,415లు విధించారు. జిల్లా పోలీసులు, సెబ్ అధికారులు దాడి చేసి, 5 కేసులు నమోదు చేసి, 2 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని, 2,500 లీటర్ల బెల్లం పిలుపును ధ్వంసం చేసిన పోలీసులు. జిల్లా ఎస్పీ ఎం.దీపిక పోలీసు అధికారులు అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించాలని, ఫిర్యాదుదారులకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు, నూతనంగా అమలవుతున్న మూడు చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు అవగాహన కార్యక్రమాలు చేపట్టి, కొత్త చట్టాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

## శ్రీ స్వామివారి సహస్రనామార్చన





**సింహాచలం, పెన్ పవర్, జూలై 27**

శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారి సహస్రనామార్చన నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపం లో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## పోలీసు శాఖలో ఎటువంటి అవినీతికి తావు లేదు




**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 27**

నగర పోలీసు శాఖలో ఎటువంటి అవినీతికి తావు లేదు, పోలీసులు అవినీతికి పాల్పడితే వీడియో రూపంలో 7995095799 నంబరుకు తెలిపిన యెడల తక్షణం తగు చర్యలు తీసుకోని, తెలి పిన వారి వివరాలు పూర్తి గోప్యంగా ఉంచబడ తాయి.అవినీతికి పాల్పడిన నాలుగవ పట్టణ కానిస్టేబుల్ ను విచారణ జరిపి,తక్షణం విధుల నుండి సస్పెండ్ చేసిన నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్.నాలుగవ పట్టణ కానిస్టేబుల్ యొక్క అవినీతిని తెలియజేస్తూ ఒక గుర్తు తెలియని వ్యక్తి, వీడి యో తీసి సీ.పీ ఇచ్చిన 7995095799 నంబరుకు పంపడం జరిగినది, సదరు వీడియోను పూర్తిగా పరిశీ లించిన సి.పి ఆధారాలను పరిశీలించి, తక్షణం విచారణ జరిపి సదరు కానిస్టేబుల్ ను విధుల నుండి సస్పెండ్ చేయడం జరిగినది. నగర పోలీసు శాఖ సిబ్బంది, అధికారులు విధులలో ఎటువంటి అవినీతికి పాల్పడినా, లంచం తీసుకున్నా ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని,తక్షణం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరి కలు జారీ చేశారు. నగర పోలీసు శాఖలో ఎవరై నా లంచం అడిగి నా , తీసుకున్నా వెంటనే సదరు వీడియోను లేదా ఆడియో ను సి.పి ఇచ్చిన 7995095799 నంబరుకు తెలియజేయ మని, వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుందనీ సి పి .తెలియజేశారు, పంపిన వ్యక్తికి ఈ సందర్భ ముగా తన కృతజ్ఞతలు తెలియజేశారు.

## విద్యా కానుక కిట్లు పంపిణీ ఎమ్మెల్యే గణబాబు

**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 27**

మహా విశాఖ నగరపాలక సంస్థ పారిశ్రామిక ప్రాంతం 61 వ వార్డు పరిధిలోగల మల్కాపురం ఉన్నత పాఠశాలలో శనివారం విద్యా కానుక కిట్లు సు ఎమ్మెల్యే గణబాబు పంపిణీ చేశారు. విశాఖ పట్నం పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబా బు ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు యూనిఫామ్లు బ్యాగులు పుస్తక ములు షూస్ పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో ఎం.ఈ.ఓ వెంకటరమణ, హెచ్.ఎం అరుణ కుమారి విద్యార్థులు , విద్యా ర్థుల తల్లిదండ్రులు, స్కూల్ కమిటీ మరియు నాయకులు ఎం.సోమేస్, కాకి పోలిరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి నీలాపు జోగి, ఎం మౌళి, రామ్మోహన్ నాయుడు, రాము జయశంకర్ పాల్గొన్నారు.







## 4వ విడత జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం





**గాజువాక పెన్ పవర్, జూలై 27**

జనసేన పార్టీ బలోపేతంలో భాగంగా జనసేన క్రియాశీలక నాలుగో విడత సభ్యత్వ కార్యక్రమాన్ని జీవీఎంసీ 65వ వార్డు జనసేన పార్టీ యువ నాయకులు సనపల డిల్లేశ్వరరావు ఆధ్వర్యంలో బీసీ రోడ్డు కాకతీయ కూడలి నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు జనసేన పార్టీ అధ్యక్షురాలు రెయ్యి.రత్న పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోదరుడు డిల్లేశ్వరరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం యుద్ధ ప్రాతిపదికలో జరుగుతుందన్నారు. సభ్యత్వ నమోదు కోసం యువత స్వచ్ఛందంగా నమోదు చేసుకుని పాల్గొంటున్నారన్నారు. ఢిల్లేశ్వర్రావు మాట్లాడుతూ అధిష్టానం ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఇప్పటివరకు సుమారు 200 పైగా సభ్యులు వారి పేరు నమోదు చేసుకున్నారని తెలిపారు. క్రియాశీలక సభ్యత్వ నమోదు వల్ల కలిగే ప్రయోజనాలను చేకూరే లబ్ధిని ప్రజలకు యువతకు క్లుప్తంగా వివరించడంతో సభ్యత్వ నమోదు కి ఉత్సాహం చూపుతున్నారని చెప్పేరు. ఈ కార్యక్రమంలో వార్డు జనసైనికులు గోవింద్,అనిల్ కుమార్,సందీప్, గోపికృష్ణ,ప్రసాద్,మహేష్, హరికృష్ణ,అనిల్, చందు, పండు,బద్రి, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ



**గాజువాక పెన్ పవర్ జూలై 27**

జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాజువాక ప్రాంతాలలో చిరువ్యాపారమే జీవనాధారంగా జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులకు ఎండకు, వానకు రక్షణకు గొడుగులు ఉచితంగా పంపిణీ చేశారు.వర్షంలో ఇబ్బంది పడుతున్న తమకు ఉచితంగా గొడుగులు అందించడం పట్ల చిరు వ్యాపారులు లత, రామకృష్ణ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ లంక లత మాట్లాడుతూ జెడి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాజీ సిబిఐ జెడి లక్ష్మీనారాయణ జెడి ఫౌండేషన్ స్థాపించి ఎంతమంది పేదలకు అండగా నిలబడుతున్నారు అని అందులో భాగంగా ఈరోజు గాజువాకలో చిరు వ్యాపారులు చేస్తూ వారి వ్యాపారానికి ఇబ్బంది కలగకుండా ఎండకు వానకు కాస్త ఉపశమనం లభిస్తుందనే ఉద్దేశంతో జెడి ఫౌండేషన్ వారు గొడుగులు పంపిణీ చేయడం అభినందినీయమని మరి ఎంతో మందికి ఈ జెడి ఫౌండేషన్ అండగా నిలబడాలని కోరారు ఈ కార్యక్రమంలో షేక్ ఆశ,తాడి వరలక్ష్మి, లంక మల్లికా తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ కనెక్షన్లకు "ఈ కేవైసీ" తప్పనిసరి!

### జీకే వీధి గ్యాస్ కేంద్రం మేనేజర్ కృష్ణ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ జూలై 27**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని గ్యాస్ కనెక్షన్లు ఉన్న లబ్ధిదారులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని గూడెం కొత్తవీధి గ్యాస్ కేంద్రం మేనేజర్ కృష్ణ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలకు తప్పనిసరిగా గ్యాస్ వినియోగ లబ్ధిదారులు ఈకేవైసీ చేయించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గతంలో చింతపల్లి బ్రాంచ్ లో గ్యాస్ కనెక్షన్లు తీసుకున్న వారు తప్పనిసరిగా కనెక్షన్ ట్రాన్స్ఫర్, బ్యాంకు ఎకౌంటు లింకేజ్ మరియు ఈ కేవైసీ చేయించుకోవాల్సి ఉంటుందని అయితే ఒక్కసారిగా గ్యాస్ వినియోగ లబ్ధిదారులు గ్యాస్ కేంద్రానికి రావడం వలన ఇబ్బందులు ఏర్పడుతున్నా యని దీనిని దృష్టిలో పెట్టుకొని అన్ని సచివాలయాల పరిధిలో గ్యాస్ ఈ కేవైసీ చేయించాలని నిర్ణయించామని ఆయన తెలిపారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న పథకానికి ఈ కేవైసీ తప్పనిసరని గ్యాస్ వినియోగదారులు తప్పనిసరిగా గ్యాస్ కేంద్రానికి వచ్చి తమ గ్యాస్ కనెక్షన్ పరిశీలించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. మండలంలో సుమారు 8500 గ్యాస్ కనెక్షన్లు ఉండగా వాటిలో అధిక శాతం ఇన్ యాక్టివ్ లో ఉన్నాయని వాటిని యాక్టివేషన్ చేయించుకోవాల్సిన బాధ్యత ప్రతి గ్యాస్ వినియోగదారులపై ఉందన్నారు.గ్యాస్ ఈ కేవైసీ చేయించుకునే లబ్ధిదారులకు ఆగస్టు నెలాఖరు వరకు సమయం ఉందని ఈ సమయంలో గానీ తమ ఈకెవైసీ పూర్తి చేయించుకోవాలని ఆయన కోరారు.



## గల్లంతైన యువకుని కై ఎన్ డిఆర్ఎఫ్ బలగాలు గాలింపు



**కొయ్యూరు,పెన్ పవర్ జూలై 25**

ఇటీవల తుఫాన్ భారీ వర్షాలకు గెడ్డ లో గల్లంతు అయి కొట్టుకుపోయిన శరభన్నపాలెం యువకుని ఆచూకీ కై విశాఖ నుంచి వచ్చిన ఎన్ డి ఆర్ ఎఫ్ బలగాలు మాకవరం వద్ద గెడ్డ పరివాహక ప్రాంతంలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నెల న గెడ్డ ఉధృతి తెలియక గెడ్డ దాటే ప్రయత్నం లో శరభన్నపాలెం కు చెందిన రీమల జనార్దన్ (22) (బాబి )గల్లంతు అయిన సంగతి తెలిసిందే. రోజులైనప్పటికీ స్థానికంగా కొందరు ఆతని ఆచూకీ కై చేసిన ప్రయత్నం ఫలించలేదు. దింతో జిల్లా కలెక్టర్ ను కలిసిన స్థానిక బీజేపీ, ఇతర నాయకుడు గల్లంతు అయినా యువకుని కోసం తెలిపి ఆతని ఆచూకీకై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో కలెక్టర్ విశాఖ కు చెందిన 27 మందిని ఎన్డీఆర్ఎఫ్ బలగాలును రప్పించటం తో శనివారం కొయ్యూరు ఎస్ ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో గెడ్డ ప్రాంతంలో గాలింపు ప్రారంభించారు. సాయింత్రం వరకు గాలింపు జరిపినా ఆచూకీ లభ్యం కాలేదని, రేపు తిరిగి ప్రయత్నం చేయనున్నట్టు ఎస్ ఐ రామకృష్ణ తెలిపారు.

## కిరంబో, గుర్రాలబయలు గ్రామాల్లో భారీ వర్షానికి కుప్పకూలిన మట్టి ఇల్లులు

*బాదిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.*

*శిధిల వ్యవస్థలో ఉన్న గృహాలను గుర్తించి ప్రభుత్వం టార్పలిన్ మంజూరు చేయాలని డిమాండ్*

*వైసిపి మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు, వైసిపి నేతలు దేవా, నీలబరం.*





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 27**

మండలంలో గత రెండు వారాలుగా కురుస్తున్న భారీ వర్షాలకు మట్టి ఇల్లులు నేలకొరుగుతున్నాయి. గుర్రాలబయలు గ్రామానికి చెందిన బొగడైతు భగీరథి, కొర్ర లోక్కినాథ్ ఇల్లులతోపాటు వనుగుమ్మ పంచాయితీ కిరాంబో గ్రామానికి చెందిన పాంగి చంద్రమ్మ రేకు ఇల్లు వర్షాలకు నెలకొరిగాయి. ఇల్లు కుప్పకూలి నిరాశ్రయులు అయినా చంద్రమ్మ, భాగీరథి, లోకి నాథ్ కుటుంబాలకు వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు, వైసిపి నేతలు గొల్లోరీ దేవా, నీలంబరం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు శుక్రవారం ఇల్లులు కుప్పకూలిపోయాయని, దీనితో కుటుంబ సభ్యులు మరొకరి ఇంట్లో తలదాచుకుంటున్నారన్నారు. వారు నివాసం ఉంటున్న ఇల్లు వర్షాలకు కుప్పకూలడంతో కుటుంబం వీదిన పడ్డాయని, కుటుంబాన్ని పరామర్శించి, ధైర్య పరచినట్లు వారు పేర్కొన్నారు. ఇవే కాకుండా మండలంలో23 పంచాయతీలలో ఉన్న గ్రామాలలో శిథిల వ్యవస్థలో ఉన్న ఇళ్లను గుర్తించి గిరిజనులకు ప్రభుత్వం టార్పలిన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో ఇల్లు కోల్పోయిన కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని, నూతన గృహము మంజూరు చేయాలని వారు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాంప్రసాద్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎం.బెన్నవరంలో చోరీ

**నాతవరం పెన్ పవర్ (జులై 27)**

మండలంలో గల ఎం.బెన్నవరం గ్రామంలో వంతల రాంబాబు ఇంటిలో శుక్రవారం రాత్రి 6,8 గంటల మధ్యలో ఇంటిదగ్గర ఎవరూ లేని సమయంలో దుండగులు లోపలకు ప్రవేశించి బీరువా బద్దలు కొట్టి బీరువాలో భద్రపరిచిన రెండు తులాల బంగారు ఆభరణాలు, 30 తులాల వెండి,పదివేల రూపాయలు నగదు,మాయమైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు.నాతవరం ఎస్సై ఎం.రామారావు సంఘటన స్థలానికి చేరుకొని చోరీ జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు.నర్సీపట్నం నుండి క్లూస్ టీమ్ ను రప్పించి వేలిముద్రలు సేకరించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# కరాసా పోలీసు క్వార్టర్స్ నందు పోలీసు కుటుంబ సభ్యులు తో డా.శంఖబ్రత బాగ్చి







**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 27**

నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్ కరాసా వద్ద గల పోలీసు క్వార్టర్స్ నందు పోలీసు కుటుంబ సభ్యులు తెలిపిన అన్ని సమస్యలు పరిష్కారం అయిన తీరు తనిఖీ చేయుటకు మరో మారు సందర్శించడం జరిగి నది,జూలై 15 వ తేదీన కరాసా వద్ద గల పోలీసు క్వార్టర్స్ ను నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్. సందర్శించి, నిర్ణీత సమయంలో అక్కడి పోలీసు కుటుంబాలు తెలిపిన అన్ని సమస్యలను పరిష్కరిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించిన విషయం విధితమే, అన్ని పనులు పూర్తి అయిన తీరు తనిఖీ చేయు టకు సి.పి శనివారం రెండవసారి సందర్శించడం జరిగిన సంబంధిత పోలీసు అధికారులతో కలిసి కరాసా వద్ద గల పోలీసు క్వార్టర్స్ కు చేరుకున్న సీ.పీ. శుభ్రపరిచిన పోలీసు క్వార్టర్స్ సముదాయాలు మొత్తం మరో తిరిగి పరిసరాల ను పరిశీలించారు, క్వార్టర్స్ సముదాయం చుట్టూ ఉన్న పొదలను తొలగించి శుభ్రపరిచి న విధానం పరిశీలించారు, శుభ్రపరిచిన వాటర్ ట్యాంకులను పరిశీలించారు, నూతనముగా ఏర్పాటు చేసిన లైటింగ్స్ , క్వార్టర్స్ సముదా యాలకు మరమ్మత్తు చేసిన కిటికీలను, మరమ్మత్తు చేసి పూర్తిగా అందుబాటులోనికి తెచ్చిన అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నూ, క్వార్టర్ కు నీటి సదుపాయం కొరకు కొత్త సబ్ మెర్జబుల్ బోర్ ను ఏర్పాటు చేశారు, కరాసా క్వార్టర్స్ సముదాయం సదుపాయాల నిర్వహణకు ఒక హోం గార్డు కు బాధ్యతలు అప్పగించారు. పోలీసు సిబ్బంది వారి కుటుంబసభ్యుల సంక్షేమానికి ఎల్లవేళలా ప్రాధాన్యం ఇచ్చే సిపి గారు నిర్ణీత సమయంలో తాము తెలిపిన అన్ని సమస్యలను పరిష్కరించి, సిపి గారు సిబ్బంది సంక్షేమ పట్ల తన ఉదారత చాటుకున్నారు అని పోలీసు సిబ్బంది వారి కుటుంబసభ్యుల తెలుపుతూ, పోలీసు కమిషనర్ కి తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేశారు.సీ.పీ పోలీసు కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వారికి సమస్యలు ఏమైనా ఉంటే తెలుపమని అడిగారు, కుటుంబ పరముగా, ఉద్యోగం పరముగా, ఇతర ఏ సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపరచమని మరోమారు తెలిపారు.

## మన్య ప్రాంతంలో నెలకొన్న సమస్యల పరిష్కారం పై టిడిపి రాష్ట్ర అధ్యక్షులుకి వినతి

### తెదేపా, టిడిపి మండల అధ్యక్షుడు పూర్ణచందర్రావు బృందం



**చింతపల్లి జులై 27 పెన్ పవర్**

అల్లూరి జిల్లా మన్య ప్రాంతంలో నెలకొన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని టిడిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును మంగళగిరిలో చింతపల్లి మండల అధ్యక్షుడు కిలో పూర్ణచంద్రరావు బృందం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పూర్ణచందర్రావు మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో మన్యప్రాంత సమస్యలు గాలికి వదిలేసారని, గిరిజన ప్రాంతంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. మారుమూల గిరి గ్రామాలకు విద్యా, వైద్యంతో పాటు రహదారులు కల్పన, వాగులు వంకలు ఉన్నచోట్ల వంతెనలు నిర్మాణాలు చేపట్టేందుకు వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందన్నారు. ఇటువంటి ఎన్నో సమస్యలతో సతమతం అవుతున్న మన్యప్రాంత ప్రజల సమస్యలను ప్రస్తుతం ఏర్పడిన ఎన్డీఏ లోని మన (తెదేపా) ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయనను కోరారు. స్పందించిన ఆయన గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకులు, అధికారులతో చర్చించి శాశ్వత పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారన్నారు.. ఈ కార్యక్రమంలో టిడిపి అరకు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షుడు లక్కోజు నాగభూషణం, ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఆంద్రాబు లక్ష్మణరావు, రొబ్బా యశ్వంత్, వరికోటి మహేంద్ర, మంగ్లు వివిధ పంచాయతీలకు చెందిన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వర్షానికి ఇంటి గోడ కూలి బిక్కుబిక్కుమని జీవనం



**స్టాప్ రిపోర్టర్,పాడేరు, జి.మాడుగుల, గూడెం కొత్తవీధి, పెన్ పవర్,జులై 27**

అల్లూరి సీతారామరాజు జిల్లా జి.మాడుగుల మండలంలో గత పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అనేక ఇళ్ళు శిధిలమయ్యాయి. మండలంలోని గెమ్మెలి పంచాయతీ ఊడపాలెం పాత వీధి గ్రామంలో లువ్వబు సీతారాం యొక్క మట్టి ఇంటి గోడలు వర్షానికి తడిసి ఒకవైపు గోడలు నేలకూలాయి. ఉన్నది ఒకటే ఇల్లు కావటంతో అదే ఇంట్లో వర్షం పడుతుంటే జీవనం సాగిస్తున్నారు. ఒకవైపు గోడ పడిపోవడంతో వర్షాలకు ఏమైనా ప్రమాదం సంభవిస్తుందో ఏమోనని బిక్కుబిక్కుమంటూ ఈ ఇంటిలో కుటుంబ సభ్యులు నివసిస్తున్నారు. అధికారులు స్పందించి సహాయం చేయాలని వేడుకుంటున్నారు.

## వంచుల గ్రామంలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 27**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయితీ కేంద్రంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సర్పంచ్ కాసులమ్మ,డి డి వో సెక్రెటరీ సిహెచ్. రాజ్యలక్ష్మి దగ్గరుండి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మురుగునీరు నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయడం జరిగింది.అనారోగ్య సమస్యలు సంభవించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి ప్రజలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు, క్లాప్ మిత్రాలు తదితరులు పాల్గొన్నారు.



# గంటా తో పల్లా మర్యాదపూర్వక భేటీ





**విశాఖ సిటి పెన్ పవర్ జూలై 27 :**

టీ.డీ.పీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ఎం.వి.పి. కాలనీలోని ఆయన నివాసంలో శనివారం కలిసి కొంతసేపు భేటీ అయ్యారు. ఆగస్టు నెలలో జరగనున్న జీ.వీ.ఎం.సీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల వ్యూహం గురించి భీమిలి నియోజక వర్గ కార్పొరేటర్లతో చర్చించారు. విశాఖలో పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యల గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరా వును గంటా శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చం అందించారు. రాష్ట్ర అధ్యక్షుడిగా పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. నామినేటెడ్ పదవుల భర్తీలో సీనియర్ కార్యక ర్తలకు గుర్తింపునివ్వాలని పల్లాను కోరారు. రాష్ట్రంలో పల్లా శ్రీనివాసరావు గాజువాక నుంచి 95 వేల మెజారిటీతో మొదటి స్థానంలో నిలవ గా, గంటా భీమిలి నుంచి 92 వేల మెజారిటీతో రెండో స్థానంలో నిలిచిన విషయం తెలిసిందే. భీమిలి టిడిపి నాయకులు కోరాడ రాజబాబు, చిక్కాల విజయ్ బాబు, మొల్లి లక్ష్మణరావు, గంటా నూకరాజు, కార్పొరేటర్లు పీవీ నరసిం హం, పిల్లా వెంకట్రావు, లొడగల అప్పారావు, గాడు చిన్ని కుమారి తదితరులు పాల్గొన్నారు.

## నిత్యవసరలో సరుకుల కొరకు సంతలో వస్తూ గెడ్డ దాటలేక వెనుదిరిగిన గిరిజనులు

### ప్రమాదకరంగా ప్రవహిస్తున్న లక్ష్మీపురం, బిరిగూడ, ముంతగుమ్మి గెడ్డలు.

### వంతెన నిర్మాణం లేక తీవ్ర అవస్థలు పడుతున్న ఆ ప్రాంత వాసులు.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూలై 27**

ముంచంగిపుట్టు శనివారం వారపు సంతలో నిత్యవసర సరుకులు కొనడానికి వస్తున్న లక్ష్మీపురం ప్రాంత ప్రజలు లక్ష్మీపురం, బిరిగుడా, ముంతగుమ్మి గెడ్డలు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో గెడ్డ దాటలేక శనివారం వెనుదిరిగారు. మండల కేంద్రంలో జరిగే వారపు సంతకు వచ్చి నిత్యవసర సరుకులు కొనుగోలు చేస్తే గాని పూటగడవని పరిస్థితి ఉన్నప్పటికి ఏమి చేయలేక తమ తమ గ్రామాలకు నిరాశతో వెనుదిరిగారు. లక్ష్మీపురం పంచాయతీ పరిసర ప్రాంత ప్రజలు నిర్మాణ దశలో ఉన్న లక్ష్మీపురం, బిరిగూడా గెడ్డలా వంతెనలలో ప్రజలు గెడ్డలు దాటలేక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. మారుమూల గ్రామల నుండి మండల కేంద్రానికి నిత్యావసర సరుకులు, కాయగూరలు కొనుగోలు చేయాలంటే వారపు సంతలే గిరిజన ప్రాంత ప్రజలకు దిక్కు. అయితే భారీ వర్షాలకు సంతకు రాలేక ఇంటి వద్దనే ఉండిపోయే పరిస్థితి నెలకొందని, నిత్యావసర సరుకులు దొరకటం లేదని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం తగ్గితే తప్ప బయట ప్రపంచాన్ని చూడలేని పరిస్థితి ఏర్పడిందని, వంతెన రోడ్డు నిర్మాణాలు లేకపోవడం వల్ల బయట ప్రపంచానికి సంబంధాలు తెగిపోయాయన్నారు. మారుమూల ప్రాంతాల్లో వంతెనలు కల్వర్టులు నిర్మిస్తే గిరిజన ప్రాంత ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని ఆ ప్రాంత ప్రజలు ప్రభుత్వాన్ని వంతెన నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## నష్టపరిహారం చెల్లించకుండా నేషనల్ హైవే నిర్మాణం

### పంట పొలాలను కోల్పోతున్న రైతు

### అధికారులు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ జులై 27**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస పంచాయతీ చాపరాతిపాలెం గ్రామంలో వసుపరి సోమరాజు కోల్పోతున్న భూమికి నష్టపరిహారం చెల్లించకుండా నేషనల్ హైవే పనులు శరవేగంగా సాగుతున్నాయి. నేషనల్ హైవే 516ఇ నిర్మాణంలో భూమి కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించింది. అయితే వసుపరి సోమరాజు యొక్క భూమికి నేషనల్ హైవే అధికారులు ఎటువంటి నష్టపరిహారాన్ని చెల్లించలేదు.జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని గతంలో తీసుకువెళ్లినప్పుడు నేషనల్ హైవే కొలతల్లో ఈ భూమి లేదని, ఈ భూమిలో నేషనల్ హైవే నిర్మాణం జరగదని గత కలెక్టర్ చాపరాతిపాలెం గ్రామానికి వచ్చి చెప్పడం జరిగిందని, కానీ నేషనల్ హైవే అధికారులు సోమరాజు యొక్క పొలం మీదుగానే నేషనల్ హైవే నిర్మాణం పనులు చేస్తున్నారని మాజీ పిఎసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్ తెలిపారు. సోమరాజు యొక్క పట్టా భూమిలో సుమారు రెండు పొలాలు హైవే నిర్మాణంలో పోతున్నాయని నేషనల్ హైవే కొలతలను మార్చి పొలం గుండా నిర్మించడంతో రైతు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా నేషనల్ హైవే అధికారులు, జిల్లా కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్, పిఓ స్పందించి భూమిని కోల్పోతున్న రైతుకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ విషయమై జిల్లా కలెక్టర్ కు మరోసారి వినతి పత్రం ఇస్తామని, అప్పటికి అధికారులు స్పందించకపోతే నిరసన కార్యక్రమాలు చేపడతామని మాజీ పిఎసిఎస్ చైర్మన్ వసుపరి ప్రసాద్ హెచ్చరించారు.



## జనసేన సభ్యత్వ నమోదు, బీమా అవగాహన కార్యక్రమం

### ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్





**విశాఖ సిటీ, పెన్ పవర్, జూలై 27**

విశాఖ దక్షిణ నియోజకవర్గం 27 వ వార్డులో జనసేన సభ్య త్వ నమోదు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే వంశీకృష్ణ సభ్యత్వం యొక్క ప్రాముఖ్యతని వార్డు ప్రజలకు తెలియజేసి, పార్టీ కోసం పాటు పడిన ప్రతి ఒక్క సభ్యుడి కుటుంబానికి ప్రమాద బీమా, పూర్తిస్థాయి పాక్షిక అంగవైకల్య బీమా, 05 లక్షలు వరకు ఇన్సూరె న్స్ లభిస్తుం దనీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విశాఖ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త శివ ప్రసాద్ రెడ్డి , 27వ వార్డు జనసేన అధ్యక్షులు జి. సురేష్ బాబు (చంటి) గారు ముఖ్య నాయకులు టాక్సీ రాజు, 27 వార్డు జనసేన కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేశారు.

## ఆగష్టు మొదటి తేదీన పెన్షన్లు పంపిణీ

### మండల అభివృద్ధి అధికారి జే.రాంబాబు...



**నాతవరం పెన్ పవర్ (జులై 27)**

ఆగస్టు ఒకటో తేదీనే పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేయాలని నాతవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె.రాంబాబు సూచించారు.సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లలు మరియు డిజిటల్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రాంబాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ పెన్షన్ కానుక సందర్భంగా ఇంటింటికి పంపిణీ చేసే పెన్షన్లు ఆగస్టు ఒకటి రెండు తారీకుల్లో మాత్రమే ఇవ్వడం జరుగుతుందని,కాబట్టి పెన్షన్ తీసుకునే లబ్ధిదారులు అందరు కూడా ఈ విషయం తెలియ పరచాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో నాతవరం మండల పరిషత్ ఏవోపి పార్థసారథి మరియు సీనియర్ సహాయకులు ఎం వి.వి.ఎస్.ప్రసాద్ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## జీకే వీధిలో కూలిన మెట్రోలైట్ స్తంభం!

### ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం!



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్ జులై 27**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మెట్రో లైట్ స్తంభం కురుస్తున్న భారీ వర్షాలకు ఈదురు గాలులకు నేల కూలింది.గతంలో మంత్రిగా పనిచేసిన పసుపులేటి బాలరాజు హయాంలో ఈ మెట్రో స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేశారు.గత కొంతకాలంగా సరైన నిర్వహణ లేకపోవడంతో ఇది నిరుపయోగంగా ఉంది.అయితే గత పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు స్తంభం పూర్తిగా శిధిల వ్యవస్థకు చేరి నేల కూలింది.

## జిల్లా పరిషత్ సమావేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేకు సన్మానం

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జులై 27**

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలో శనివారం నిర్వహించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లిన పాడేరు ఎమ్మెల్యే మత్స్య రస విశ్వేశ్వర రాజుకు, ఆయన సతీమణి గూడెం కొత్త వీధి మండల జడ్పిటిసి కిముడు శివరత్నంకు జడ్పీ చైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.పుష్పగుచ్ఛం అందించి దుస్సాల్వతో వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల జడ్పిటిసిలు,తదితరులు పాల్గొన్నారు.



## ఒకరికి ఒకరై తోడుంటే..
# ఇది కదా మానవత్వం అంటే!
### డీలర్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన డీలర్లు



**సంతబొమ్మాళి, పెన్ పవర్, జులై 27**

ఇటీవల మృతి చెందిన మండలంలో ఆకాశలక్కవరం డీలర్ సింహాచలం కుటుంబానికి పలువురు డీలర్లు శనివారం ఆర్థిక సాయం అందించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు సూచనల మేరకు సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాలకు చెందిన డీలర్లు మృతి చెందిన డీలర్ కుటుంబానికి సహకారం అందించేందుకు ముందుకొచ్చారు. ఈ మేరకు సేకరించిన రూ. 62300 పలువురు డీలర్ లు బాధిత కుటుంబ సభ్యులకు అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరింగి రామారావు, కొండాల చిట్టయ్య, పివి రమణ, బుడ్డుపు దాలయ్య రెడ్డి, భోగి రాజు, ఊట్ల లక్ష్మి, తంగి అన్నపూర్ణ, ఎస్ రామారావు, యు శ్రీరాములు, కోటబొమ్మాళి మండలం డీలర్లు రామారావు, పి అప్పారావు, వై వెంకట్రావు, కే వెంకటరమణ, డి చిన్నారావు, కే రాజన్న, సిహెచ్ గౌరి నాయుడు, పాల్గొన్నారు.

# పిచ్చికుక్క దాడి- వ్యక్తికి గాయాలు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 27**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం జీకే వీధి పంచాయతీ కంపుమానుపాకలు గ్రామంలో శనివారం ఉదయం కాలకృత్యాలు తీసుకోవటానికి బయటకు వెళుతున్న ఎం.జోగి దొరకు ఆకస్మికంగా పిచ్చికుక్క దాడి చేసి గాయపరిచింది. పిచ్చికుక్క జోగి దొర కాలుపై కరుచుకొని ఉండిపోగా చేతితో విడిపించుకోవడానికి ప్రయత్నించగా చేతి పైన కూడా కరవటం జరిగింది. దీంతో క్షతగాత్రున్ని హుటాహుటిన గూడెం కొత్త వీధి ప్రాథమిక ఆసుపత్రికి తరలించటం జరిగింది.పిచ్చి కుక్కలు సంచరిస్తూ ఉండటంతో వృద్ధులు మహిళలు పిల్లలు జాగ్రత్తగా ఉండాలని వార్డు సభ్యురాలు కే.రాధ, అంగన్వాడి కార్యకర్త వి. చిన్నతల్లి, ఆశ కార్యకర్త జి. పార్వతి ప్రజలను కోరుతున్నారు.

# మలేరియా తరిమికొడదాం !
## ప్రత్యేక పారిశుద్ధ్య పక్షోత్సవాలు





**అరకులోయ పెన్ పవర్ 27**

ప్రముఖ పర్యాటక కేంద్రమైన అరకులోయ నియోజకవర్గ మండల కేంద్రంలో స్థానిక పెద్దలబుడు పంచాయితీ సర్పంచ్ దాసుబాబు ఆధ్వర్యంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేష్ అధ్యక్షతన ప్రత్యేక పారిశుద్ధ్య పక్షోఉత్సవాములు శనివారం ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ 2024 25 నుండి ఆగస్టు తేదీ వరకు పారిశుద్ధ్య పక్షోఉత్సవములో భాగంగా దోమలు నివారించడానికి దోమలు తరిమికొడదాం అనే ప్రత్యేక కార్యక్రమం కూడా నిర్వహిస్తున్నామని వారు తెలిపారు, ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే గ పాటిద్దామని వారు తెలిపారు, పరిసరాలు పరిశుభ్రత మన అందరి బాధ్యత అని బాధ్యతను మరవకుండా నిర్వర్తించాలని వారు తెలిపారు, మలేరియా, టైఫాయిడ్, డయేరియా, డెంగ్యూ, సీజనల్ వ్యాధులను నివారణ మన ముఖ్య లక్షణం అని వారు తెలిపారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసు, మండలాభివృద్ధి అధికారి వెంకటేష్, వార్డు మెంబర్లు సచివాలయ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు ఉన్నతాధికారులతో జూలై రివ్యూ మీటింగ్
# నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి







**విశాఖ సిటీ పెన్ పవర్ జూలై 27**

నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి ఐ.పి.ఎస్ కాన్ఫరెన్స్ హాల్ నందు శనివారం పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఏ.డీ.సీ. పీలు నుండి ఇన్స్పెక్టర్ స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన జూలై రివ్యూ మీటింగ్ లో ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ల పనితీరును పరిశీలించారు. ట్రాఫిక్, క్రైమ్, లా అండ్ ఆర్డర్ లకు నిర్వహిం చిన జూలై రివ్యూ మీటింగ్ నందు ఆయా విభాగాల పనితీరును సీ.పీ పూర్తిగా సమీక్షించారు. ముఖ్యముగా సి.పి. ఇచ్చిన నంబరు కు వచ్చిన ఫిర్యాదులు ఆధారముగా పలు సమస్యాత్మక ప్రాంతాలను సి.పి తెలియజేసి, ఆయా ప్రాంతాలకు సంబంధించిన స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో ఆయా సమస్యలకు పూర్తి అడ్డుకట్ట వేసేలా నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ స్టేషన్ పరిధిలో యెటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగకుండా పూర్తిగా నివారించాలని, ఆయా స్టేషన్ పరిధిలో గల నిర్మానుష్యప్రాంతాలను, సమస్యాత్మక ప్రాంతాలను పరిశీలిస్తూ విజిబుల్ పోలీసింగ్, పీకేట్, అవసరం మేరకు డికొయ్ టీంలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పూర్తి అదుపులో ఉండాలనీ, గంజాయి ఎక్కడా ఉండరాదని, ఈవ్ టీజింగ్, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ వంటి ఏ స్టేషన్ పరిధిలోనూ చోటు చేసుకోకుం డా పటిష్ట చర్యలు తీసుకోవాలని, అందుకు అదనంగా వెహికల్, మెన్ ఇతర అవసరాలు ఏమైనా ఉన్నచో తనకు తెలియ జేయాలని తెలిపారు. శివారుప్రాంతాల్లో పొదలు ఎక్కువ గా ఉంటున్నాయని, లైటింగ్ తక్కువగా ఉందని పలు ఫిర్యాదులు వస్తున్నాయి మీ స్టేషన్ల పరిధిలో గల వాటిపై దృష్టి పొదలు తీయించ డం, లైటింగ్ ఏర్పాట్లు చేయడం, అవసరమైన చోట్ల సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసే విధముగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇప్పటి వరకూ చేసిన స్టేషన్ సందర్శనలో రిసెప్షన్ సెంటర్ లో సిబ్బంది ఉండడం లేదనీ, ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ లో సిబ్బంది ఉంటూ ఫిర్యాదుదారులకు కుర్చీలు,త్రాగు నీరు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు, నేను ఏ సమయంలో నైనా ఏ స్టేషనుకు అయిన అకస్మాత్తుగా వస్తానని ఈ రోజు ఇచ్చిన అదేశాలన్ని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలనీ ఆదేశించారు.అన్ని పోలీస్ స్టేషన్ మరియు పోలీసు సంబంధిత భవనాలకు కావలసిన పరికరాలు ఇతర సామన్లకై దరఖాస్తు చేయమని ఆదేశించారు.సీజ్ వెహికల్స్ భద్రపరుచుటకు డంపింగ్ యార్డు ఏర్పాటుకు చర్చలు జరిపారు, సీజ్ వెహికల్స్ ను చట్ట ప్రకారం క్రమ పద్ధతిలో ముందుగా ఎవరైనా డిస్పోజ్ చేస్తే వారికి రివార్డుగా తన సొంత డబ్బులు నుండి 10000 క్యాష్ రివార్డు గా అందజేయడం జరుగుతుందని ఈ సందర్భముగా జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ %ఈజీ%. కే.ఫక్కిరప్ప, ఐ.పీ.ఎస్., గారు తెలియజేశారు. విశాఖ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గల అన్ని పోలీసు స్టేషన్లలో, ఇతర భవన సముదాయాలలో ఎక్కడైనా మహిళలకు ప్రత్యేకముగా వాష్ రూమ్ వెంటనే మహిళలకు ప్రత్యేకముగా వాష్ రూమ్ లు ఏర్పాటు చేయాలనీ, వాటిని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక(%ఆస్త్రష్ట్రఐ%) కార్యక్రమం లో ఫిర్యాధులు స్వీకరిస్తున్న తీరు, విచారణ చేసి పరిష్కరిస్తున్న విధానాలపై పలు ముఖ్య కార్యాచరణను తెలిపి తక్షణమే ఆచరణలో పెట్టాలని తెలిపారు. నగరంలో అన్ని పోలీస్ స్టేషన్ల లో కేసులు నమోదు చేస్తున్న తీరు, అధికారులు ఫిర్యాదుదారుల తో ప్రవర్తిస్తున్న తీరు పై ఆరా తీసి, తగు ఆదేశాలు జారీ చేశారు. ఎన్డీ.పీ.ఎస్ రవాణా కు పూర్తి అడ్డుకట్ట వేయుటకు తగు చర్యలను తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. నగరంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో యాక్టీవ్ గా ఉన్న రౌడీ షీటర్లు,వారిపై పెడుతున్న నిఘా చర్యలను ఆరా తీశారు, నిన్నటి వరకూ నమోదు చేసిన ఎన్డీ.పీ.ఎస్ కేసు వివరాలను సమీక్షించి, నగరం గుండా ఏటువం టి ఎన్డీ.పీ.ఎస్ రవాణా జరగకుండా పూర్తిగా నిరోధించాలని తెలిపారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్ తో నగర వ్యాప్తంగా గంజాయి ఇతర డ్రగ్స్ ను సమూలముగా అరికట్టే చర్యలను చర్చించి , కొత్త చెక్ పోస్టులు,డికొయ్ టీంలను, పికెట్ల ఏర్పాటు పై పలు నిర్ణయాలు తీసుకున్నారు. నగరంలో జరిగిన రోడ్డు ప్రమాదాల మరణాల సంఖ్య పరిశీలించి ఆయా రహదారుల వద్ద చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు, రహదారి భద్రత పై దృష్టి సారించాలని, రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాలనీ తెలిపారు.మహిళల పైన వేదింపులు, మహిళ మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహరిం చాలన్నారు.పొక్సో కేసుల పైన ఆరా తీశారు, నగరంలో క్రైమ్ రేటు తగ్గు ముఖం పట్టేలా రాత్రి పూట నిఘా మరింత పటిష్టం చేయాలనీ తెలిపారు.వి.ఎం.ఎస్(విజిటర్స్ మానిటరింగ్ సిస్టమ్) ను పూర్తిగా లా %ఇ% ఆర్డర్ మరియు క్రైమ్ సిబ్బంది అందరూ వినియోగిస్తూ నిందితులను మరింత వేగముగా గుర్తించాలని తెలిపారు.సైబర్ క్రైమ్ పై మరింత బలోపేతం చేసే చర్యలపై చర్చించారు, ప్రజలకు పూర్తి అవగాహన అయ్యేలా మరిన్ని అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు, పలు కొత్త సాఫ్ట్ వేర్ లను తీసుకొని వినియోగించాలని సూచించారు. ఉమెన్ సేఫ్టీ కు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, మహిళల పైన వేదింపులు, మహిళ మిస్సింగ్ సంబంధిత కేసులలో జాప్యం లేకుండా తక్షణమే స్పందించి ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానంలో వారితో వ్యవహరించాలన్నారు,పొక్సో కేసుల పైన ఆరా తీశారు. కోర్టు నందు కేసులు ఎటువంటి జాప్యం లేకుండా, కన్విక్షన్ పడే కేసులు సంఖ్య పెరిగే విధముగా చేయుటకు, అధికారులు మరియు సిబ్బంది సందేహాలను నివృత్తి చేసేందుకు నలుగురు పబ్లిక్ ప్రాసీక్యూటర్లయిన శ్రీమతి ఎం.శైలజ గారు, శ్రీ కే. కృష్ణ గారు, శ్రీ బి.వి.ఆర్ మూర్తి (బాబు) లతో పాటుగా మరికొంత మందిని ఆహ్వానించి సి.ఎం.ఎస్ సిబ్బంది మరియు అధికారుల పలు సందేహాలను సమావేశం నందు చర్చించి, పలు నిర్ణయాలను తీసుకున్నారు. లోక్ ఆధాలత్ నందు గతంలో కంటే మరిన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. నగరంలో పోలీస్ స్టేషన్లో పెండింగ్లో ఉన్న కేసులు యొక్క వివరాలు, కేసు పెండింగ్ ఉండడానికి గల కారణాలు తెలుసుకొని సదరు పెండింగ్లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించివలసిందిగా ఆదేశించారు, క్రైమ్ మరియు ట్రాఫిక్ విభాగాల పనితీరు సమీక్షించారు,కోర్టు తీర్పు వెలువరిం చిన కేసుల వివరాలు తెలుసుకున్నారు. వచ్చే నెల నిర్వహించబోవు రివ్యూ మీటింగ్ నందు ప్రతి పోలీస్ స్టేషన్ గత నెల కంటే మెరుగ్గా, క్రైమ్ తగ్గు ముఖం పట్టే విధముగా పోలీసింగ్ ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ డా. కే.ఫక్కిరప్ప, ఐ.పీ.ఎస్., డి.సి.పి-01 (ఎల్%ఇ% ఓ) అజితా వేజెండ్ల, ఐ.పి.ఎస్ డి.సి.పి - 02(ఎల్%ఇ% ఓ) తుహిన్ సిన్హా,ఐ.పీ.ఎస్, డి.సి. పి(క్రైమ్స్) పి.వెంకట రత్నం , నగర ట్రాఫిక్ ఉన్నతాధికారులు,నగర ఏ.డి.సి.పి లు, సంబం ధిత ఏ.సి.పి లు, స్టేషన్ ఎస్.హెచ్.ఓ లు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన రైతులకు నష్టపరిహారం అందించే చర్యలు చేపట్టాలి
## అరకు పార్లమెంట్ పాడేరు అసెంబ్లీ జనసేన ఇంచార్జ్ -డాక్టర్ వంపురి గంగులయ్య



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్తవీధి, పెన్ పవర్,జూలై 27**

గత కొన్ని రోజులుగా తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు అల్లూరి సీతారామరాజు జిల్లా గిరిజన ప్రాంతాల్లో రైతులకు జరిగిన నష్టాన్ని మాటల్లో చెప్పలేమని, గిరిజన రైతులను ఆదుకునేందుకు అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని అరకు పార్లమెంట్ జనసేన పార్టీ అధ్యక్షులు, పాడేరు ఇంచార్జ్ డాక్టర్ వంపూరి గంగులయ్య సూచించారు.అల్లూరి సీతారామరాజు జిల్లాలో పంట ఉత్పత్తి వాణిజ్యపరంగా కాకుండా తమ సొంత తిండి అవసరాలకు మాత్రమే ఉపయోగించే గిరిజన రైతులకు ఈ తుఫాన్ కచ్చితంగా భారీ నష్టాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. లోతట్టు ప్రాంతాల్లో వరి పొలాలు పూర్తిగా వరద నీటితో మేటలు వేసిందని, మారుమూల గ్రామాలలో రవాణా వ్యవస్థ కమ్యూనికేషన్ వ్యవస్థ, విద్యుత్ వంటి ప్రధాన సదుపాయాలు స్తంభించటంతో ప్రజలకు జిల్లా కేంద్రంతో సంబంధాలు తెగిపోయాయని అన్నారు. అధికారులు పరిస్థితిని అంచనా వేసి తక్షణ ఉపశమనంగా గిరిజన రైతులకు,ప్రజలకు మేలు చేసే విధంగా నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందించాలని కోరారు. గిరిజన ప్రాంతంలో వరదలకు కొన్ని రోడ్లు కొట్టుకుపోవటంతో రవాణా సదుపాయాలకు ఇబ్బందులు ఏర్పడ్డాయని, రోజు కూలీల పరిస్థితి మరి అధ్వానంగా తయారయ్యిందని,గిరిజన ప్రాంతాల్లో ప్రధాన వాణిజ్య పంటలైన కాఫీ మిరియాలు జీడిమామిడి పంటలకు ఈదురు గాలులతో తీవ్ర నష్టం జరిగిందని,పలు ప్రాంతాలలో గృహాలు నేలమట్టం కావడం జరిగిందని వీటిని అన్నిటిని అధికారులు అంచనా వేసి ఉపశమన చర్యలు చేపట్టడానికి ప్రభుత్వానికి నివేదిక పంపించాలని, ప్రజలకు ఉపశమన చర్యలు చేపట్టాలని డాక్టర్ గంగులయ్య కోరారు.

# శ్రీదేవి భూదేవి సమేత శ్రీ శ్రీ శ్రీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో అన్న సమారాధన



**గాజువాక పెన్ పవర్, జూలై 27**

జీవీఎంసీ పరిధి 65వ వార్డు వాంబే కాలనీలో వెలసిన శ్రీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ మెంబర్ నేతృత్వంలో ఆలయ సేవకులు ఆర్థిక సహాయంతో భారీ అన్న సమారాధన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆలయ కమిటీ వారు హాజరయ్యి అన్న సమారాధన ప్రారంభించారు. ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ స్వామి వారి కరుణా కటాక్షాలు ప్రజలు అందరిపై ఉండాలని ఆ వెంకటేశ్వర స్వామిని కోరుకుందాం అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చే దాతలు ఆలం కమిటీ వారు సంప్రదించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మిత్త నీ అప్పల రెడ్డి, పెంటకోట రాజు, గొరుసు రామలక్ష్మి,పండూరి సత్యవతి, ఉషారాణి, చిన్నమ్మలు, బొబ్బిలి స్వాతి,మంగ, మళ్ళ లక్ష్మి, భవాని, కాంతమ్మ, సేనాపతి వెంకటలక్ష్మి, వనవాడ వెంకటలక్ష్మి, హిమజ, కొండ్రపు చిట్టమ్మ, బందారు రామలక్ష్మి, లక్ష్మమ్మ, ఈశ్వరమ్మ, గుంట పద్మావతి, మురళి రెడ్డి,గరికీ కోటేశ్వరరావు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి లోకేష్ దృష్టికి పెదవలస పాఠశాల వసతి సమస్య



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, జులై 27**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం పెదవలస ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వసతి ఏర్పాటు చేయాలని ఆ పాఠశాల చైర్మన్ కె.మహేష్ కోరారు. మంగళగిరిలోని మంత్రి లోకేష్ నిర్వహిస్తున్న గ్రీవెన్స్లో శనివారం తెలుగుదేశం పార్టీ మండల నాయకులతో కలసి వినతిపత్రం అందజేశారు. మంగళగిరి గ్రీవెన్స్ ఇంచార్జ్ నజీర్ కు పాఠశాల సమస్యను వివరించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దూరప్రాంతాల నుంచి వచ్చి విద్యార్థినీ, విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. అయితే ఆ పాఠశాలకు వసతిగృహం లేద న్నారు. దీంతో పక్క పాఠశాలలోని ఓ భవనంలో సర్దుకోవాల్సి వస్తోందన్నారు. దీనిపై అధికారులకు పలుమార్లు విన్నవిం చినా ఫలితం లేదని పేర్కొన్నారు.ఆ పాఠ శాలకు వసతి ఏర్పాటు చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పొత్తూరు కొండలరావు, మండల యువత అధ్యక్షుడు ముర్ల కోటేశ్వరరావు, మండల నాయకుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మన్యంను జల్లెడ పట్టిన పోలీసులు

**అనుమానితులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరిన సీఐ సత్యనారాయణ**

**మావోయిస్టు వారోత్సవాల్లో భాగంగా అప్రమత్తమైన పోలీసులు**

**ఏజెన్సీలో బ్రిడ్జిలు, కల్వర్టులు బాంబు డిస్పోజబుల్ టీమ్స్ తో తనిఖీలు చేసిన పోలీసులు**







**కురుపాం పెన్ పవర్ జూలై 27**

మన్యం జిల్లా లో మావోయిస్టు వారోత్సవాల్లో భాగంగా పోలీసులు అప్రమత్తం అయ్యారు ఏజెన్సీ గ్రామాల్లో ఎస్టీఎఫ్ బలగాలు, బాంబు డిస్పోజల్ టీమ్స్ తో ఆర్.ఓ.పి నిర్వహించి కల్వర్ట్ , బ్రిడ్జిలు తనిఖీ చేశారు. ఏజెన్సీ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్టు సీఐ సత్యనారాయణ తెలిపారు,ఈ తనిఖీల్లో కురుపాం ఎస్సై షణ్ముఖరావు మరియు అదర బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యా, వైద్య, వ్యవసాయ రంగాల సేవలను విస్తృతం చేయాలి

## పాఠశాలల్లో గంజాయి వినియోగంపై ప్రత్యేక నిఘా పెట్టాలి

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి

## జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఛైర్పర్సన్ జె. సుభద్ర

**విశాఖ సిటీ,పెన్ పవర్, జూలై 27**

విద్యా, వైద్య, వ్యవసాయ రంగాల్లో సేవలను మరింత విస్తృతం చేయాలని, ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. చిన్నారుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని, పాఠశాలల్లో గంజాయి వినియోగంపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టా లని అధికారులకు చెప్పారు. ఉమ్మడి విశాఖ జిల్లా జడ్పీ సర్వసభ్య సమావేశం శనివారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఛైర్పర్సన్ అధ్యక్షత జరిగింది. విశాఖపట్టణం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల కలెక్టర్లు ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, విజయ కృష్ణన్, దినేష్ కుమార్ భాగస్వామ్యమ య్యారు.సర్వసభ్య సమావేశంలో భాగంగా అజెండా అంశాలను జడ్పీ సీ.ఈ.వో ఎం. పోలినాయుడు చదివి వినిపించగా సభ్యులు వివిధ శాఖల పనితీరుపై, ప్రగతిపై సుదీర్ఘంగా చర్చించారు. పలు అంశాలపై ప్రశ్నలు లేవనెత్తగా ఆయా శాఖల అధికారులు సమాధానాలు ఇచ్చారు. ప్రధానంగా వ్యవసాయం, సీజనల్ వ్యాధులు, విద్యా వ్యవస్థ సేవలపై జడ్పీటీసీ సభ్యులు, వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు చర్చ సాగించారు.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జల్లిపల్లి సుభద్ర పలు అంశాలపై స్పందించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు తగిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని, పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పారిశుధ్య చర్యలు చేపట్టాలని, ఫ్రై డే డ్రైడే కచ్చితంగా పాటించాలని నిర్దేశించారు. కేజీహెచ్ లో వైద్య సేవలను మరింత విస్తృతం చేయాలని, ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని సూచించారు. అన్ని ఆసుపత్రుల్లో అవసరాలకు సరిపడా మందులను అందుబాటులో ఉంచాలని చెప్పారు. రైతులకు నాణ్యమైన విత్తనాలను సరఫరా చేయాలని, వ్యవసాయ విధానాలపై రైతులకు సంపూర్ణ అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో, వసతి గృహాల్లో సేవలను మెరుగుపర్చాలని చెప్పారు. విద్యార్థులకు బంగారు భవిష్యత్తును అందించాలని, పాఠశాలల్లో, వసతి గృహాల్లో గంజాయి వినియోగంపై ప్రత్యేక నిఘా పెట్టాలని నిర్దేశించారు. సర్వసభ్య సమావేశంలో భాగంగా ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పలు అంశాలపై స్పందించారు.పాఠశాలల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలి పల్లా శ్రీనివాసరావు జిల్లాలోని పాఠశాలల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందించాలని, గుత్తేదార్లు దానికి అనుగుణంగా నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. తుంగ్లాం పాఠశాల స్థలం ఆక్రమణకు గురైందని, పూర్తిస్థాయి విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఫసల్ భీమా యోజన సేవలను రైతులకు చేరువ చేయాలి బండారు సత్యనారాయణ మూర్తి,కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ఫసల్ భీమా యోజన సేవలను రైతులకు చేరువ చేయాలని, ఫలాలు అందరికీ అందేలా చర్యలు తీసుకోవాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి పేర్కొన్నారు. బ్యాంకుల ద్వారా ప్రీమియం వసూలు చేస్తున్నప్పటికీ రైతులకు భీమా అందటం లేదని సభ్యులు ప్రస్తావించిన అంశానికి




మద్దతు ఇస్తూ.. దీనిపై విచారణ చేయించి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. సచివాలయ సిబ్బంది సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీని లాభాల బాటలో నడిపించేందుకు సమష్టి కృషి చేయాల్సి ఉందన్నారు. పీపీపీ విధానంలో నడిపిస్తే అందరికీ ఆమోదయోగ్యంగా, లాభదాయకంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు.విత్తన పరిశోధన కేంద్రాన్ని త్వరితగతిన అందుబాటులోకి తేవాలి కె.ఎస్.ఎన్. రాజు చోడవరం మండలం గంధవరంలో నిర్మించతలపెట్టిన విత్తన పరిశోధన కేంద్రాన్ని త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని చోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్. రాజు అధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్టు పూర్వపరాలు తెలుసుకొని నివేదిక రూపొందించాలని, సేవలను అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బుచ్చయ్యపేట మండల పరిధిలోని కొండెంపూడిలో నిర్మించ తలపెట్టిన కృషి విజ్ఞాన్ కేంద్రం సేవలను కూడా వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించాలని సూచించారు. వడ్డాది, నాయుడుపాలెం రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రారంభించి సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులకు విన్నవించారు.ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి సుందరపు విజయ్ కుమార్ ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పేర్కొన్నారు. కోసూరు జడ్పీ హైస్కూల్ స్థలం ఆక్రమణకు గురైందని జడ్పీటీసీ సభ్యుడు ప్రస్తావించగా దానిపై ఎమ్మెల్యే స్పందించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల స్థలాలు ఆక్రమణకు గురికాకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇదిలా ఉండగా ఈయన లేవనెత్తిన అంశాలపై కొంతమంది సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యలపై చర్చ సాగాలి పంచకర్ల రమేశ్ బాబు జిల్లా పరిషత్ వేదికగా సాగే సమావేశాల్లో ప్రజా సమస్యలపై అర్ధవంతమైన చర్చ సాగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సమయాన్ని వృథా చేయకూడదని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు అన్నారు. క్షేత్రస్థాయిలో జరిగే ఘటనలను, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని, పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. వైద్యాధికారుల స్పందన, తీరు మారాలి రేగ మత్స్యలింగం,ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించాల్సిన నైతిక బాధ్యత వైద్యాధికారులపై ఉందని, ప్రజల ఆరోగ్య సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని అరుకు ఎమ్మెల్యే రేగ మత్స్యలింగం పేర్కొన్నారు. ఇటీవల ఒక వైద్యాధికారి నుంచి ఎదురైన చేదు అనుభవాన్ని ఆయన సభలో ప్రస్తావిస్తూ.. వైద్యాధికారుల స్పందన, పనితీరు మారాలని హితవు పలికారు.కేజీహెచ్ సేవలను విస్తృతం చేయాలనీ వేపాడ చిరంజీవి రావు ఉత్తరాంధ్ర జిల్లాలకు అతి ప్రధానమైన కేజీహెచ్ సేవలను విస్తృతం చేయాలని, గతం కంటే మెరుగైన రీతిలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు పేర్కొన్నారు. విశాఖ జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని కేజీహెచ్ లో సంస్కరణలు తీసుకురావాలని, గతం కంటే మార్పు చూపిస్తూ సేవలను విస్తృతం చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధుల ఫోన్లు చేస్తే అధికారులు తక్షణమే రెస్పాండ్ అవ్వాలన్నారు. ప్రత్యేక కార్యాచరణ ద్వారా కేజీహెచ్ ను అభివృద్ధి చేయాలని సూచించారు. అలాగే పాఠశాలల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని హితవు పలికారు. సుపరిపాలన అందించేందుకు అధికారులంతా సమష్టి కృషి చేయాలని పేర్కొన్నారు. మార్చురీలో డబ్బులు వసూళ్లు ఆపాలి వరుదు కళ్యాణి,కేజీ.హెచ్ మార్చురీ వద్ద బాధితుల నుంచి డబ్బులు వసూళ్లు చేస్తున్నారని, అవసరానికి మించిన వస్తువులు కొనుగోలు చేయిస్తున్నారని పలువురు జడ్పిటీసీ సభ్యులు లేవనెత్తిన అంశాన్ని ఉటంకిస్తూ.. పూర్తిస్థాయి విచారణ జరిపించి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి విజ్ఞప్తి చేశారు. ఉచిత ఇసుక విధానంపై







ప్రజల్లో గందరగోళం నెలకొందని.. పూర్తిగా అవగాహన కల్పించి విక్రయాలు జరపాలని సూచించారు. సర్వసభ్య సమావేశంలో భాగంగా ఎమ్మెల్యేలు, జడ్పీటీసీ సభ్యులు లేవనెత్తిన అంశాలపై విశాఖపట్టణం, అనకాపల్లి, అల్లూరి సీతారామ రాజు జిల్లాల కలెక్టర్లు స్పందించారు. వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తా మని బదులిచ్చారు.స్థాయీ సంఘాల నూతన సభ్యులను ఎంపిక చేస్తూ నిర్ణయం,జిల్లా పరిషత్ పరిధిలోని ఏడు స్థాయీ సంఘాలకు నూతన సభ్యులను ఎంపిక చేస్తూ జడ్పీ ఛైర్పర్సన్ ప్రపోజల్ పెట్టగా సభ్యులందరూ ఆమోదించారు. ఇటీవల ఎన్నికైన ఎమ్మెల్యేలను ఆయా కమిటీలకు నూతన సభ్యులుగా ఎంపిక చేస్తూ సభ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జడ్పీ సీఈవో పేర్లను చదివి వినిపించారు. అలాగే ఏపీ మినిస్టీరియల్ రూల్స్ ప్రకారం జడ్పీ పరిధిలో జూనియర్ అసిస్టెంట్ కమ్ క్లర్క్, టైపిస్ట్ కమ్ క్లర్క్ పేర్లను జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ గా, సీనియర్ అసిస్టెంట్ పేరును సీనియర్ ఆఫీస్ అసిస్టెంట్ గా మార్చినట్లు జడ్పీ సీ.ఈ.వో వెల్లడించారు.నూతన ఎమ్మెల్యేలకు సత్కారం ఇటీవల రాష్ట్ర శాసన సభకు ఎన్నికైన నూతన ఎమ్మెల్యేలను గౌరవ సూచకంగా సర్వసభ్య సమావేశంలో భాగంగా జడ్పీ ఛైర్పర్సన్, కలెక్టర్లు, జడ్పీటీసీ సభ్యులు దుశ్శాలువాలతో సత్కరించారు. జ్ఞాపికలను బహూకరించారు. రావికమతం జడ్పీటీసీ సభ్యురాలు మృతికి సంతాపం ,సర్వసభ్య సమావేశంలో భాగంగా ఇటీవల మృతి చెందిన రావికమతం జడ్పీటీసీ సభ్యురాలు తలారి రమణమ్మకు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, అధికారులు సంతాపం ప్రకటించారు. రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. ఆమె సేవలను గుర్తు చేసుకున్నారు.

# నేటి నుండి" మావోయిస్టు" వారోత్సవాలు!

## పోలీస్ నిఘ నీడలో అల్లూరి మన్యం -అప్రమత్తమైన అల్లూరి జిల్లా పోలీసు యంత్రాంగం!

## ఎడతెరిపి లేని వర్షాలలో సైతం విస్తృతంగా గాలింపు చర్యలు!

## అనుక్షణం అప్రమత్తం అనుమానితుల పై నిఘ -మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలపై డేగ కన్ను!







**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు,గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జులై 27**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో మావోయిస్టు వారోత్సవాలు ఈనెల 28 నుండి ఆగస్టు మూడు వరకు నిర్వహించాలని మావోయిస్టు పార్టీ కార్యదర్శి గణేష్ పిలుపుతో అల్లూరి జిల్లా పోలీస్ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది.జిల్లా వ్యాప్తంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా తీసుకోవాల్సిన అన్ని రకాల బందోబస్తు చర్యలను పోలీసులు అప్రమత్తమై తీసుకుంటున్నారు.ప్రతి సంవత్సరం మావోయిస్టు అమరవీరుల సంస్మరణ వారోత్సవంగా జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు మావోయిస్టులు మారుమూల అటవీ ప్రాంతాలలో వారోత్సవాలను నిర్వహించడం ఆనవాయితీ అయితే వీటిని ప్రతి ఏటా సమర్థవంతంగా ఎదుర్కొని పోలీస్ యంత్రాంగం తిప్పి కొట్టడం జరుగుతూ ఉంటుంది.ఈ వారం రోజులు నువ్వా నేనా అన్న విధంగా ఏజెన్సీ వ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంటుంది.ప్రస్తుతం మావోయిస్టుల కదలికలు తగ్గుముఖం పట్టిన అల్లూరి జిల్లా పోలీస్ అధికార యంత్రాంగం మాత్రం భారీ ఎత్తున ఏఓబి మరియు అల్లూరి జిల్లా అటవీ ప్రాంతాలలో బలగాలను దించి విస్తృతంగా మావోయిస్టుల కోసం గాలింపు చర్యలను కొనసాగిస్తున్నారు.మన్యం అంతా ప్రస్తుతం పోలీస్ నిఘా నీడలో ఉంది.మారుమూల ప్రాంతాలలో ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసి మావోయిస్టుల కదలికలు తెలిసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే ముందు జాగ్రత్త చర్యగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఏరియా డామినేషన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మావోయిస్టు ప్రాబల్య ప్రాంతాలలో విస్తృతంగా గాలింపు చర్యలు నిర్వహిస్తూ ఆయా ప్రాంతాల గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చొరవ చూపిస్తున్నారు.అలాగే గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా ఏజెన్సీ వ్యాప్తంగా విస్తృతంగా వర్షాలు కురుస్తుండడంతో మారుమూల ప్రాంతాలకు వెళ్తున్న గాలింపు బలగాలతో ఆయా ప్రాంతాలలో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటు న్నారు. ఈ విధంగా మావోయిస్టులు మారు మూల ప్రాంతాలకు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ ముందుకు వెళు తున్నారు.ఏది ఏమైనా 28 నుండి ఆగస్టు 3 వరకు జరిగే వారోత్సవాల నేపథ్యంలో గిరిజన గ్రామాలు ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెలదీయాల్సిన పరిస్థితి నెలకొంది.ముఖ్యంగా ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతాలలో ఉన్న గ్రామాలలో అయితే పరిస్థితి మరి దారుణంగా తయారైంది.ఏ క్షణాన ఎటువైపు నుండి ఏ ఉపద్రవం ముంచుకు వస్తుందో అన్న భయాందోళన మధ్య ఆయా ప్రాంతాల గిరిజనులు బ్రతుకులను వెలదీయాల్సిన పరిస్థితి నెలకొంది.ప్రస్తుతం ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతాలలోని మావోయిస్టు కార్యక్రమాలు అధికంగా ఉండడంతో ఆ ప్రాంతం పై అటు ఒరిస్సా ఇటు ఆంధ్ర పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టి విస్తృతంగా గాలింపు చర్యలు కొనసాగిస్తున్నారు.ఈ నేపథ్యంలోనే ఈ వారోత్సవాలు రావడం దానికి ముందు జాగ్రత్త చర్యగా మావోయిస్టులపై పై చెయ్యి సాధించే విధంగా అల్లూరి జిల్లా పోలీసు యంత్రాంగం ప్రతిష్ట బందోబస్తు చర్యలను చేపడుతుంది.

# కమనీయం సింహాద్రి అప్పన్న కల్యాణం





**సింహాచలం, పెన్ పవర్, జూలై 27**

శ్రీ వరాహ లక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com

## సచివాలయం సిబ్బంది ద్వారానే నేరుగా ఇంటింటికి పింఛన్ల పంపిణీ

### ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



గూడెం కొత్త వీధి,పెన్ పవర్ జులై 27: రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు నెల ఒకటవ తేదీన పంపిణీ చేసే సామాజిక పింఛన్లను నేరుగా సచివాలయం సిబ్బంది ద్వారానే ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం జరుగుతుందని గూడెం కొత్త వీధి ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మీడియాకు తెలిపారు. గూడెం కొత్త వీధి మండలానికి సంబంధించి 7714 పింఛన్లకు మూడు కోట్ల 20 లక్షల 51 వేల రూపాయలు మంజూరు అయ్యాయనిఆయన మీడియాకు తెలిపారు. ఆగస్టు ఒకటో తారీకు ఉదయం ఐదున్నర గంటల నుండి సాయంకాలం వరకు 99 శాతం పంపిణీ చేయడానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, అందుకు సంబంధించి చర్యలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీ, ఇతర ప్రజా ప్రతినిధులు, కూటమి సభ్యులు, మీడియా మిత్రులు పాల్గొనాలని ఎంపీడీవో తెలిపారు. పింఛన్ల పంపిణీకి సంబంధించి వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు 30వ తారీఖున బ్యాంకు నుండి డబ్బులు డ్రా చేసి పంపిణీ చేసే సచివాలయం సిబ్బందికి అందించాలని తెలిపారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొనాలని కోరారు. పింఛన్ల పంపిణీలో ఎటువంటి ఆలస్యం చేయరాదని వివరించారు.

## మావోయిస్టుల వారోత్సవాలు ప్రారంభం,కదలికలపై పోలీసులతో మాట్లాడుతున్న సీఐ రమేశ్



చింతపల్లి జులై 27 పెన్ పవర్

మావోయిస్టుల కదలికలపై పోలీసులు అప్రమత్తంగా ఉండాలి:సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేశ్ చింతపల్లి, జూలై 27: సీపీఐ మావోయిస్టుల కదలికలపై పోలీసులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కె. రమేశ్ అన్నారు. శనివారం అన్నవరం పోలీసు స్టేషన్ సందర్శించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రత్యేక పోలీసు బలగాలు, సివిల్ పోలీసులతో సమావేశమయ్యారు. స్టేషన్ భద్రతను పరిశీలించి, పోలీసులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆదివారం నుంచి సీపీఐ మావోయిస్టుల వారోత్సవాలు ప్రారంభం కానున్నాయన్నారు. మావోయిస్టులు వారోత్సవాల వల్ల హింసాత్మక సంఘటనలకు పాల్పడే అవకాశం ఉన్నద న్నారు. ప్రస్తుతం సరిహద్దు అడవుల్లో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. ప్రధాన కేంద్రాల్లో 24 గంటలు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. వీఐపీలు, ప్రజలు సంచరించే మార్గాల్లో బాంబ్ స్కాడ్ బృందాలతో తనిఖీలు చేయిస్తున్నామన్నారు. పోలీసులు వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యం ఇస్తూనే మావోయిస్టు చర్యలపై నిఘా పెట్టాలన్నారు. ప్రజలకు రక్షణ కల్పిస్తూ మావోయిస్టు కార్యకలాపాలను భగ్నం చేయాలన్నారు ఈకార్యక్రమంలో ఎస్సై రాజారావు పాల్గొన్నారు.

## మండల కేంద్రాల్లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్

### దగ్గరుండి పర్యవేక్షించిన ఎంపీడీవో

గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జులై 27

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రాల్లో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ను నిర్వహించారు.వర్షంలో సైతం మండల కేంద్రంలోని ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించారు. నీరు నిలువ ఉన్న ప్రాంతాలలో ఆయిల్ బాల్స్ వేయటం జరిగింది. ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ ను ఎంపీడీవో ఉమామహేశ్వరరావు దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వర్షాలు కారణంగా ఎవరికి ఎటువంటి అనారోగ్య సమస్యలు సంభవించకుండా ఉండేందుకు ప్రత్యేకంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టటం జరుగుతుందని వివరించారు. అన్ని పంచాయతీల పరిధిలో సచివాలయం సిబ్బంది శానిటేషన్ డ్రైవ్ ను నిర్వహించాలని అలసత్వం వహిస్తే అటువంటి వారిపై శాఖపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర, మాజీ పిఎసిఎస్ చైర్మన్ వంతల అరుణ్ కుమార్,ఈవో పీఆర్డి పాపారావు,డిడిఓ సెక్రెటరీ శ్రీనివాసరావు, సచివాలయం కార్యదర్శులు బాబుజి,సూరి పాడల్,ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం,క్లాప్ మిత్రలు తదితరులు పాల్గొన్నారు.



# చింతపల్లి ప్రభుత్వ ఆసుపత్రి వచ్చే రోగులకు, గర్భిణీ స్త్రీలకు సరైన వైద్యం చేయాలి

### చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్

చింతపల్లి 27 పెన్ పవర్

మేజర్ పంచాయితీ సర్పంచ్ దురియా పుష్ప లత కో ఆప్షన్ మెంబర్ షేక్ నాజర్ వల్లి తో కలిసి చింతపల్లి మండల హెడ్ క్వార్టర్ లో గల ఆసుపత్రిలో సందర్శించారు, ప్రస్తుతం నెలకొన్న సిబ్బంది కొరత వలన దూర్ ప్రాంతాల నుంచి వస్తున్న ప్రజలకు మెరుగైన వైద్యం అందడం లేదని ఆందోళన చెందుతున్నారని ప్రస్తుతం భారీగా కురుస్తున్న వర్షాలకు ప్రాణాలు అరచేతితో పట్టుకొని నిండు గర్భిణులను కుటుంబ సభ్యులు గ్రామస్తులు భుజాలపై, డోలీ ల పై మోసుకుంటూ వాగులు దాటించి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకుని వస్తే ఇక్కడ అనస్తిస్ట్, మరియు గైనకాలజిస్ట్ లు అందుబాటులో లేకపోవడం వలన దిక్కుతోచని పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు, అపడమిక్ సీజన్ వలన



అనేక మంది మలేరియా డెంగ్యూ వంటి ప్రమాదకర జ్వరాల బారిన పడుతున్నారని అన్నారు, ఈ విషయమై ఆసుపత్రి చర్చించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి తక్షణమే అనస్తిస్ట్ మరియు



గైనకాలజిస్టు లను వెంటనే డెప్యుటేషన్ పద్ధతిలో అయినా నియామకం చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు తాము కూడా కలెక్టర్ మరియు పిఓ దృష్టికి తీసుకుని వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు ముత్తా శ్రీను, లోవరాజు లు పాల్గొన్నారు.

## కళాశాల టాపర్ పేద విద్యార్థులకు చేయూత



కందుకూరు పెన్ పవర్, జూలై 27

తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల కందుకూరు నందు గత సంవత్సరము ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం కాలేజీ టాపర్ గా నిలిచిన బసిరెడ్డిపాలానికి చెందిన కుడుముల అఖిల వారి తల్లిదండ్రుల యొక్క ఔదార్యం అభినందనీయమని ప్రిన్సిపాల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు అన్నారు. కళాశాల నందు ఎంపీసీ గ్రూపు చదివి కళాశాల టాపర్ గా నిలిచి (966 మార్కులు సాధించిన) కుడుముల అఖిల కళాశాలలో ఎవరైనా విద్యార్థులు ఫీజులు కట్టలేని వారు ఉన్నచో వారికి తోడ్పాటునందించుటకు అఖిల తల్లిదండ్రులు పదివేల రూపాయల నగదును కళాశాల ప్రిన్సిపల్ ఓరుగంటి వెంకటేశ్వరరావు కి అందించారు.

ఈ సందర్భముగా ప్రిన్సిపాల్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థి యొక్క గొప్ప దాన గుణానికి విద్యార్థులు పడుతున్న ఆర్థిక ఇబ్బందులు గుర్తించి వారి జూనియర్స్ కి ఉపయోగించమని తెలపటం గొప్ప విషయమని అన్నారు. అమ్మాయి తండ్రి రమేష్ రెడ్డి మాట్లాడుతూ చాలామంది విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు కార్పోరేట్ కళాశాల మోజులో పడి డబ్బులు వృధా చేసుకుంటున్నారని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు చదువు క్రమశిక్షణ చాలా బాగా ఉన్నదని అందువలననే మా కూతురికి 966 మార్కులు సాధించి మా గ్రామం నందు చదువుకుంటున్న విద్యార్థులందరిలో మెరుగైన మార్కులు సాధించినదని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది అఖిలకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. అఖిల యొక్క అమ్మ బసిరెడ్డి పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ పండిట్ గా పనిచేస్తూ ప్రభుత్వ కళాశాలలో వారి కుమార్తెను చదివించటం గర్వకారణం అని ప్రిన్సిపాల్ అభినందనలు తెలియజేశారు. అభినందనలు తెలుపు కార్యక్రమంలో గణిత అధ్యాపకులు కాశీరత్నం, భౌతిక శాస్త్రం అధ్యాపకురాలు మాధవి, రసాయన శాస్త్రం అధ్యాపకులు రాజశేఖర్, హిందీ అధ్యాపకురాలు పరుచూరి ఉష మిగిలిన అధ్యాపకు సిబ్బంది విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

## అబ్దుల్ కలాం 9వ వర్ధంతి వేడుకలు





పెన్ పవర్ పామూరు జూలై 27

పట్టణంలోని కస్తూర్బా బాలికల పాఠశాల నందు శనివారం ఏపీజే అబ్దుల్ కలాం 9వ వర్ధంతి కార్యక్రమం జరిగినది . ఈ సందర్భంగా కటకం సజన ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా కటకం సజనా మాట్లాడుతూ మాట్లాడుతూ భారతదేశ రాష్ట్రపతిగా కూడా సేవలందించిన మహనీయుడు ఏపీజే అబ్దుల్ కలామ్ 2015 జూలై 27 సోమవారం సాయంత్రం హఠాన్మరణానికి గురయ్యాడు. షిల్లాంగ్ లోని ఐఐఎంలో సోమవారం విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ అబ్దుల్ కలామ్ హఠాత్తుగా ప్రసంగం మధ్యలో కుప్పకూలిపోయాడు. గుండెపోటుతో కుప్పకూలిన అబ్దుల్ కలామ్ను స్థానిక బెథాని ఆస్పత్రికి తరలించారు. అక్కడ ఐసీయూలో ఉంచి చికిత్స అందించే ప్రయత్నం చేశారు. అతను గుండెపోటుతో చేరినట్లు, పరిస్థితి విషమంగానే ఉన్నట్లు డాక్టర్లు ప్రకటించారు. ఆ తర్వాత 45 నిమిషాల వ్యవధిలోనే కలామ్ కన్నుమూశాడు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అబ్దుల్ కలామ్ వర్ధంతి

వేటపాలెం, జూలై 27,పెన్ పవర్

వేటపాలెం జీవీకేసీ ఎ యిమ్ ఫర్ సేవ, బాలుర వసతి గృహంలో, పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో, మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలామ్ వర్ధంతి ని పురస్కరించుకుని, వారికి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల సం ఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, అబ్దుల్ కలాం ఎప్పుడూ, కలలను సాకారం చేసుకోండి అనే నినాదంతో, విద్యార్థులు ఉన్నత స్థితి ఎదగాలని కోరు తుంటారన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి స్మారక పరిరక్షణ సమితి ఫౌండర్ చైర్మ న్ గుడివాడ వేణుగోపాల్ మా ట్లాడుతూ, అబ్దుల్ కలామ్ ప్రజ లకు కష్ట పడే తత్వాన్ని అలవ ర్చుకోమని నిరంతరం బోధిస్తూ నే ఉంటారన్నారు. పట్టభద్రుల సంఘం కార్యదర్శి సుంకర వెం కట లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ, డాక్టర్.అబ్దుల్ కలామ్ అనేక అణు సంబంధమైన పరిశోధన లు, అనేక ఉపగ్రహాల తయారీ లో కీలక పాత్ర పోషించి, భారత దేశంలో అత్యున్నతమైన స్థానా న్ని సాధించి, ఒక గొప్ప వ్యక్తిగా ప్రజల మనసుల్లో నిలిచిపోయా రన్నారు. జీడిపప్పు ఉత్పత్తి దా రుల సంఘ అధ్యక్షులు వూటు కూరి నాగశ్రీనివాసరావు మాట్లా డుతూ, శ్రీ స్వామి దయానంద సరస్వతి లా, అబ్దుల్ కలామ్ కూడా విద్యాభివృద్ధికి కృషి చే శారని అన్నారు. తదుపరి పట్ట భద్రుల సంఘం నిరంతరం నిర్వ హించే, సేవా కార్యక్రమాలలో




భాగంగా, వసతి గృహంలోని విద్యార్థులకు చాపలను పంపి ణీ చేశారు.కార్యక్రమంలో అమ ర జీవి పొట్టి శ్రీరాములు స్మృతి స్మారక పరిరక్షణ సమితి ఫౌం డర్ చైర్మన్ గుడివాడ వేణుగో పాల్, వేటపాలెం గ్రామ వస్త్ర వ్యాపారులు జాగా బత్తుని పోతురాజు, షేక్ షమీమ్, వూ టుకూరి నాగ శ్రీనివాసరావు తదితర ప్రముఖులు, పట్టభ ద్రుల సంఘం కార్యదర్శి సుంకర వెంకటలక్ష్మి ప్రసాద్, చుండూరి నాగాంజనేయులు, రావి మస్తా న్ రెడ్డి, ప్రతి శరత్ బాబు, కోటి స్వామి గుప్తా, బాలకృష్ణ దొగు పర్తి, గొడవర్తి రామకృష్ణ, గుణ శేఖర్, నున్నా శివప్రసాద్, కర ణం మురళీకృష్ణ, శ్రీమన్నారా యణ, షేక్ షమీమ్, షేక్ హాకీ మ్, ప్రేరక్ సుబ్రహ్మణ్యం తది తరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత..యూనియన్ బాంక్ మేనేజర్ మానస







పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల జూలై 27

పర్యావరణంను పరిరక్షించడం కోసం మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని యూనియన్ బాంక్ మేనేజర్ కేసాని మానస ఎట్రావారిపాలెం గ్రామ సర్పంచ్ చీరాల వెంకటలక్ష్మి అన్నారు.ఎట్రావారిపాలెం లోని హై వెండ్ హై స్కూల్ యందు యూనియన్ బ్యాంక్ వారు "తల్లి కోసం ఒక చెట్టు" అనే కార్పొరేట్ సామాజిక భాధ్యత కార్యక్రమంలో భాగంగా 350 మొక్కలను శనివారం నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నామన వెంకట శిమన్నారాయన మాట్లాడుతూ పర్యావరణ హితం కోసం అందరు సుస్థిరభివృద్ధి దిశగా అడుగులు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఎం శ్రీనివాసులురెడ్డి, హై వెండ్ హైస్కూల్ చైర్మన్ పెదమల్లు ఉదయచంద్రరారావు, ఎం డి సాయిమహేంద్రబాబు ,డైరెక్టర్ చాందిని ,చీరాల శ్రీనివాసరెడ్డి ,యూనియన్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన టీచ్ టూల్ శిక్షణ కార్యక్రమం



కందుకూరు పెన్ పవర్, జూలై 27

బోధనలో ఉపాధ్యాయులకు సహకారం అందించడానికే టీచ్ టూల్ శిక్షణా కార్యక్రమాన్ని సపోర్టింగ్ ఆంధ్ర స్కూల్ ట్రాన్స్ఫర్మేషన్ (ఎస్ఎల్టీ) ప్రాజెక్ట్ నిర్వహణలో భాగంగా రాష్ట్ర విద్య పరిశోధన మండలి, సమగ్రశిక్ష సంయుక్తంగా హెచ్ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు, సీఆర్ఎంటీలకు 9 రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరిగిందని ఎంఈఓ కె సుబ్బారెడ్డి అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో ' టీచ్ టూల్ ' ట్రైనింగ్ ముగింపు సందర్భంగా శిక్షణార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సుబ్బారెడ్డి మాట్లాడుతూ తరగతి గది బోధనాభ్యసనలో పరిశీలన అనేది చాలా కీలకమైన అంశం అన్నారు. శిక్షణార్థులు శిక్షణలో నేర్చుకున్న అంశాల ఆధారంగా తరగతి గదిలో జరిగే బోధనాభ్యసన గురించి నిరంతరం పరిశీలన చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలను సాధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం లు ఎం నరసింహమూర్తి, శ్రీనివాసులు, మాస్టర్ ట్రైనీలు, శిక్షణార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి




కనిగిరి అర్సీఇంచార్జ్, పెన్ పవర్, జులై 27

ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. శనివారం అతిసారవ్యాధి నియంత్రణ మాసోత్సవాల సందర్భంగా పట్టణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య, మెప్మా, మున్సిపాలిటీ సిబ్బంది డయేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈకార్యక్రమనికి ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది పట్టణంలోని డోర్ టు డోర్ వెళ్లి సీజనల్ వ్యాధులపై సర్వే చేయాలన్నారు. కార్యక్రమంలో మేనేజర్ ప్రసాదు, ఆర్ ఐ ప్రదీప్, ఆరోగ్య, మెప్మా, మున్సిపాలిటీ అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యువత భవిత కోసం తపించిన మహా తపస్వి డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్

### చీరాల ఎమ్మెల్యే మద్దులూరిమాలకొండయ్య




చీరాల, జూలై 27,పెన్ పవర్

యువత భవిత కోసం తపించి న మహాతపస్వి, మిస్సైల్ మ్యా న్ ఆఫ్ ఇండియా, మాజీ రాష్ట్ర పతి, భారతరత్న డాక్టర్ ఏపిజె అబ్దుల్ కలామ్ అని,చీరాల ఎ మ్మెల్యే మద్దులూరి మాలకొండ య్య అన్నారు. అబ్దుల్ కలామ్ వర్ధంతి సందర్భంగా, టిడిపి కా ర్యాలయ ఆవరణలో, మహనీ యుడైన అబ్దుల్ కలామ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ,తుది శ్వాస వరకు భారతమాత సేవ లో తరించి, యువత భవిత కోసం తపించిన మహాతపస్వి, భారతదేశ రక్షణ రంగాన్ని అగ్ర పథంలో నిలిపిన మహోన్నత వ్యక్తి, భారతరత్న డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం అని, దేశ యువ తకు ఆదర్శ ప్రాయులని, ఆ మ హనీయుని జీవితం స్ఫూర్తి దా యకం అని అన్నారు. కార్యక్ర మంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.